

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

సీఎస్ రామ కృష్ణారావు

16 లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 10, మే 2026 16 పేజీలు


# డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపకాల్లో రాజకీయ రగడ




**వరంగల్/రాయపర్తి మే 9 ప్రభాతవార్త :** రాయపర్తి మండల కేంద్రంలో పేద ప్రజల కోసం ప్రభుత్వం నిర్మించిన డబుల్ బేడ్రూమ్స్ పంపకాల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేటాయించిన ఆర్డర్ ప్రస్తుతం చేసిన కేటాయింపుల్లో అవక తవకలు జరిగాయని ప్రచారం జరుగుతోంది. జిల్లా కలెక్టర్ పర్యటించి ఆదేశాలను జారీ చేసినా అధికారులు పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ శాఖకు తెలియ కుండానే ఓ అధికారి ఇంటి నెంబర్లు కేటాయించాడని విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులకు వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం ప్రశ్నర్థకంగా మారింది. గత ప్రభుత్వంలో మండల కేంద్రం జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలం ఇస్తూ ఇంటి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రొజడింగ్ లెటర్ జారీ చేశారు.



**మండల కేంద్రంలో అధికారులు, అధికార పార్టీ నేతల నిర్లక్ష్యం..**

**ఏకపక్ష నిర్ణయాలతో డబుల్ బెడ్రూమ్స్ పంపకాలు**

**నిబంధనలకు నీళ్ళొదిలి ఇంటినంబర్లు కేటాయింపు**

**ప్రశ్నించిన వ్యక్తులపై అధికారిక అనధికారిక బెదిరింపులు**

ఇండ్ల నిర్మాణంకోసం ఓ కాంటాక్ట్ కు భాద్యతలు అధికారికంగా అప్పజెప్పారు. ఆ ఇండ్ల నిర్మాణాలు పూర్తికాకముందే అప్పటి ఎమ్మార్వో మండలం నుండి బదిలీ అయ్యాడు. కొన్ని నెలల తర్వాత సదరు ఎమ్మార్వో వద్దకు వెళ్లి సుమారు పదిమందికి నివాసస్థల సర్టిఫికెట్లను తెచ్చుకున్నట్లు జర్నలిస్ట్ సంఘాల్లో గుసగుసలు వినిపించాయి. 2022 వరకు నివాస స్థలాలను గుర్తించని అధికారులు ప్రస్తుతం ఆ నివాస

2 లో..

# జనగణనకు సహకరించాలి

**స్వీయగణన తప్పనిసరి చేసుకోవాలి**

**ఈ రోజు రాత్రి 12 వరకు నమోదు కు అవకాశం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




2వ పేజీలో...

**వరంగల్ సిటి మే9 ప్రభాతవార్త**

జనగణన2027లో భాగంగా నిర్వహించనున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఐఎంఏ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనుగల వెంకట్రాంరెడ్డి , అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ వో విజయలక్ష్మి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన 2027 కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ అని పేర్కొన్నారు. మే10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోలని సూచించారు. 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ,








16వ పేజీలో...

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న నీలం షమీరావు

**మే 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును శనివారం ఉదయం నీలం షమీ రావు, సెక్రెటరీ, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన షమీ రావు కి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. షమీరావు వెంట అనిల్ కుమార్, డైరెక్టర్, టెక్స్టైల్స్, శశాంక్, ఎం.డి., టి.జి.ఐ.ఐ.సి తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు




## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**సీఎస్ రామ కృష్ణా రావు...**

**భూపాలపల్లి టౌన్, మే 09, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణా సమావేశాలు నిర్వహించి సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత

**అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి**

**ఈనెల 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి**

**సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది**

**అభివృద్ధికి మూలమైన జనగణ లో పాల్గొనండి**

**జనగణన పై అవగాహన వాక్ ర్యాలీ ని ప్రారంభించి పాల్గొన్న అదనపు కలెక్టర్**



**ఖమ్మం మే 09, ప్రభాతవార్త**

జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం – మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి**

**వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మే 9 ప్రభాతవార్త:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియ లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ... జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవం తంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## డబుల్ బెడ్రూమ్స్ పంపకాల్లో రాజకీయ రగడ

మొదటి పేజీ తరువాయి..

స్థలాలు మీద ఇంటి నెంబర్ కేటాయించాడం విమర్శలకు తావు ఇస్తోంది. గ్రామ సర్పంచ్ కు స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఇంటి నెంబర్ ఇచ్చిన సంఘటనపై ఆరాలు తీస్తున్నారు. ఇదేంటని కొంతమంది పాత్రికేయులకు ఆ నివాస స్థలాల సర్టిఫికెట్ ఆరు నెలలకే పరిమితం అంటూ అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా మారింది. ఇప్పుడు అవే నివాస స్థలాల మీద కొత్తగా ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులకు కొందరు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు వత్తాసు పలకడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. 2022లో గత ప్రభుత్వం కేటాయించిన 25 మందిలో ఎంత మంది బిపిఎల్ గా గుర్తించారని ప్రశ్నలు ఉన్నాయి. ప్రస్తుతం బిపిఎల్ గా ఎంత మందిని గుర్తించారు సర్పంచ్ కు ఎమ్మెల్యే కు తెలియకుండా వీరికి ఇంటి నెంబర్లు ఎలా ఏర్పాటు చేశారు ఎందుకు ఏర్పాటు చేశారని విచారణ చేస్తున్నారు. ఈ అక్రమ నియామకాలపై మండల కేంద్రం అధికార ప్రతిపక్ష పార్టీ శ్రేణుల్లో జర్నలిస్ట్ శ్రేణుల్లో చర్చలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులను కొందరు ఆశ్రయించి విచారించగా సర్టిఫికెట్ ఉన్నాయని అందుకే ఇచ్చామని చెప్పడం గమనార్హం. 2012లో ఇచ్చిన ఆ సర్టిఫికెట్లు ఎలా చెల్లుబాటు అవుతాయని అడిగిన వ్యక్తులపై దిక్కున్న కాడ చెప్పుకోమని నిరక్ష్యంగా సమాధానం చెప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇట్టి డబుల్ బేడ్రూమ్స్ నియామకాల్లో అవినీతి జరిగిందంటూ జరిగిన ప్రచారం ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని చెబుతున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని చర్యలు తీసుకుని జరుగుతున్న ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని పార్టీ శ్రేణులు అభిమానులు మేధావులు కోరుతున్నారు.

## జనగణనకు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ మాట్లాడుతూ జనగణన ఎన్యుమరేషన్ ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడంలో కూడా జనగణన ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఈ జనగణనను తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా వారు పేర్కొన్నారు. ఐ ఎం ఏ హాల్ నుండి పోచమ్మ మైదానం వరకు జనగణన పై నిర్వహించిన అవగాహన ర్యాలీ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, టి ఆర్ వో విజయలక్ష్మి ్మ, జెడ్పిసిఓ రామిరెడ్డి, సిపిఓ చంద్రకళ, మండలాల తాసిల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు**

**ఖమ్మం, మే 09, ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షి ంచగా, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షి ంచారు. ఈ వీడియో సమావేశంలో డిఎస్డీవో సునీల్ రెడ్డి, సీపివో శ్రీనివాస్, డిఈవో చైతన్యజైనీ, వ్యవసాయ, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వకు చర్యలు వేగవంతం





**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**

మొక్కజొన్న ధాన్యం నిల్వచేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, గోదాం ఇంచార్జి సుమన్‌రావులు అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేటలోని గోదామును శనివారం వారు సందర్శించారు. మొక్కజొన్న ధాన్యం నిల్వ చేసేందుకు గోదాం పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు తగిన వసతి అందుబాటులో ఉందన్నారు. సంబంధిత నిర్వాహకులు నిర్లక్ష్యం చేయడం మంచిది కాదన్నారు. రైతులను అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**-రైతులను రెచ్చ గొడుతున్న బిఆర్ఎస్ నాయకులు....**

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్...**

వాస్తవ విషయాలు తెలుసుకోకుండా కేవలం రాజకీయ లబ్ధికోసమే బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు. అధికారులతో పాటు గోదామును పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది రికార్డు స్థాయిలో మొక్క జొన్న పంట దిగుబడి అయిందన్నారు. అయినప్పటికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ధాన్యాన్ని కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలియదా అని ప్రశ్నించారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. అలాంటిది ఉన్నఫలంగా ఆ పార్టీ నాయకులు నానా రభస చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే అండగా నిలువాల్సింది పోయి ఆటంకం చేయడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్యరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు తప్పెట రమేష్, ఈర్యానాయక్, యూత్ అధ్యక్షుడు హరీష్, మహేందర్‌రెడ్డి, బాలునాయక్, విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు పెంచాలి

**దుగ్గొండి, మే 9, ప్రభాతవార్త**

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహధారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాలుగు సొసైటీలు ఉన్నాయి. కాని రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం తగదన్నారు. ఇక ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. వెంకటాపురం, గిర్నిబావి కొనుగోలు కేంద్రాల వద్ద 20 రోజుల నుంచి మొక్కజొన్నల బస్తాలు నింపుకొని ఉన్నా కూడా కాంటాలు కావడం లేదన్నారు. ట్రాన్స్‌పోర్టు సరిగ్గా రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురువారం కురిసిన అకాల వర్షానికి మొక్కలు తడిచి ముద్దయ్యాయన్నారు. మరో ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పటి నుంచి రైతులకు ఎరువులు, విత్తనాల కొరత, కొనుగోళ్ల కొరత పెట్టుబడి సాయం అందక దారుణ స్థితిలో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనంతరం గంట సేపు ధర్నాతో వాహనాలకు అంతరాయం ఏర్పడిందన్నారు. స్థానిక ఏఎస్ఐ చొరవతో



ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, బిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు సింగతి రాజన్న, పిండి కుమారస్వామి, పెండ్యాల రాజు, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, గుండెకారి రవికుమార్, రమేష్, బూర్గు బిక్షపతి,సింగతి కార్తిక్, వీరారెడ్డి, తిరుపతియాదవ్, కృష్ణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**దుగ్గొండి, మే 9, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తోటకూరి ధనమ్మ శ్రీనివాస్ కుమార్తె రేష్మ రాజ్‌కుమార్ యాదవ్ వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పిండికుమారస్వామి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల రాజు, సింగతి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి కాటేసిన రెండుపాములు.. బాలుడు మృతి

**జనగామ, మే 9 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మండలంలోని మొండిచింత తండాకుచెందిన నాలుగేళ్ల బాలుడు శ్రీయాన్ రెండుపాముల కాటుకు గురై మృతిచెందినట్లు స్థానికులు తెలియచేశారు. అర్ధరాత్రి నిద్రలో ఉండగా కట్లపాము, రక్తపింజర కాటేయడంతో బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో హుటాహుటిన హన్మకొండలోని ఆస్పత్రికి తరలించారు. విషం శరీరమంతా వ్యాపించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతిచెందాడు.

## ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

**నర్మెట, మే 9 ప్రభాతవార్త :**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రగతి నివేదికలో భాగంగా నర్మెట మండలకేంద్రంతోపాటు ఆగాపేటలో ఇరిగేషన్ అధికారులు శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డిఈ గుగులోతు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ఆగాపేటలో నిలిచిపోయిన కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నర్మెటలో పలు ఓపెన్ కెనాల్లు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయని, వాటిని శుభ్రం చేయించాలని రైతులు ఈ సందర్భంగా కోరారు. దీనికి గాను ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు గోపగోని శ్రీధర్ గౌడ్, డాక్టర్ పగిడిపాటి రాజు, బానోతు బాలాజీ, శంకర్ నాయక్, ఉపసర్పంచులు కొలెపాక స్వామి, అనిల్ కుమార్, జేఈ కుందారం సుకన్య, ఏఈ గార్ల విద్య, రైతులు పల్లాడి కృష్ణారెడ్డి, సల్లఆగయ్య, సల్ల నరసయ్య, జంజాల బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఓంకార్ త్యాగాలను స్మరిద్దాం



**నర్సంపేట, మే 9, ప్రభాతవార్త**

అసెంబ్లీ టైగర్ పోరాటాల సారధి ప్రజా ఉద్యమ నేత కామ్రేడ్ మద్దికాయల ఓంకార త్యాగాలను స్మరిస్తూ వారి బాటలో పయనించాలని ఎంసిపిఐ యూ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేట డివిజన్లోని మాదన్నపేట గ్రామంలో గ్రామ కార్యదర్శి అనుమల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .కులవర్గ పునాదులను కూకటివేళ్లతో పెకిలించి సామాజిక వర్గ పోరాటాలను ఉధృతం చేసి బలహీన వర్గాలకు రాజ్యాధికారమే ధ్యేయంగా ఓంకార్ అశేష త్యాగం చేశారని అన్నారు .చట్ట సభల్లో ప్రజా సమస్యలపై ఓంకార్ గలమెత్తిన తీరు నేటి ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు .వారి త్యాగాలు పోరాట చరిత్రను భవిష్య తరాలకు అందించడం కోసం ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను ఈనెల 12న నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సభకు వామపక్ష పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నారని ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి ,జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం ,గుర్రం రవి ఆకుల రాజేందర్ కేశెట్టి శ్రీను దానం రాజయ్య ,ప్రసాద్ చంద్రమోళి వక్కల రాజమోళి తదితరులు పాల్గొన్నారు .

## ఉప్పరపల్లిలో మొక్కజొన్న పంట దగ్ధం

**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**



చేతికి అందివచ్చి మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం నెలకొంది. గ్రామానికి చెందిన బొమ్మెర సౌందర్యకు చెందిన రెండున్నర ఎకరాల మొక్కజొన్న పంట వేయడం జరిగిందన్నారు. పంట చేతికందే దశలోనే ప్రమాదవశాత్తు మంటలు ఏర్పడ్డాయన్నారు. దీంతో ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి అప్పటికే పంట పూర్తిగా కాలిపోయిందన్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట ఇలా అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో బాదిత కుటుంబం కన్నీరు పెట్టుకుంది. సుమారు రెండున్నర లక్షల పంట నష్టం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన దళిత మహిళా రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రసాయనిక ఎరువులతో భూసారానికి ముప్పు

**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**



రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడటం వలనే భూసారానికి ముప్పు పొంచి ఉందని ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త వెంకన్న అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అనేక అంశాలపైన వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త మాట్లాడుతూ పంట సాగులో అవసరం మేరకే రసాయనిక ఎరువులు వినియోగించాలన్నారు. భూసారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా సేంద్రీయ ఎరువుల వాడకం ఎంతో మేలు అన్నారు. అలాగే పంట మార్పిడి విధానం చేయడం వల్ల తగిన లాభాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్ గోపాల్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త డా.భార్గవి, గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఏఈవో శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పంకెనలో తాత్కాలిక బస్సు సెల్టర్ ఏర్పాటు

**ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం సర్పంచ్ చొరవ**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

పలిమెల, మే 09, ప్రభాత వార్త :

ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పంకెన గ్రామపంచాయతీ సర్పంచ్ పాగె వైకుంఠం మరియు పాలకవర్గం ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బస్సు సెల్టర్, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో అవసరాల నిమిత్తం బస్సులో ప్రయాణించే వారు బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండ వేడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ మరియు పాలకవర్గం వెంటనే



స్పందించారు. ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్సు సెల్టర్‌ను ఏర్పాటు చేయించారు. అదే సమయంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు."ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా ఈ సెల్టర్, చలివేంద్రం ఏర్పాటు చేశాం. శాశ్వత బస్సు సెల్టర్ నిర్మాణానికి కూడా త్వరలో చర్యలు తీసుకుంటాం" అని సర్పంచ్ పాగె వైకుంఠం తెలిపారు. సర్పంచ్ మరియు పాలకవర్గం తీసుకున్న ఈ చొరవను గ్రామ ప్రజలు, ప్రయాణికులు అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎండ వేడి నుంచి కొంత ఊరట లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ పాలన పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నీలంపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం

**స్వామివారి ఆశీస్సులతో నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి**

పలిమెల,మే09,ప్రభాతవార్త:



మండలంలోని నీలంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను ఆకట్టుకుంది. అనంతరం స్వామివారి సన్నిధిలో వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను జవ్వాజి తిరుపతి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. గ్రామాభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన పేర్కొన్నారు. అయన వెంట నీలంపల్లి సర్పంచ్ పీర్ల రుకున సమ్మయ్య, యువ నాయకులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ నరేష్, జాతర కమిటీ ఉపాధ్యక్షుడు నర్సిoలు, భద్రయ్య, కిష్టాబాయి సత్యనారాయణ, లింగబాబు, శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరం

**శాంతి కోసం మహా రుద్ర జప అభిషేక హోమం**

**విశిష్ట హోమాలకు దేవస్థానం అధికారులు ఏర్పాటు**

మహాదేవపూర్, మే 9, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు మే 21 నుండి జూన్ 1 వరకు తెలంగాణ లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ప్రపంచ శాంతి, భక్తుల సౌభాగ్యం కోసం 12 రోజుల పాటు వివిధ రకాల హోమాలు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రోజు వారిగా హోమాల వివరాలు... సరస్వతి అంత్యపుష్కరాల సమయంలో నిర్వహించే విశిష్ట హోమాల్లో పాల్గొనేందుకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 21 మహాగణపతి హోమం... 22, సుబ్రహ్మణ్య షాడక్షరి హోమం.. 23, హయగ్రీవ హోమం 24, నవగ్రహ హోమం 25, మహా మృత్యుంజయ హోమం 26, దుర్గ సూక్త హోమం 27, మహా సుదర్శన హోమం28, మేధా దక్షి ణామూర్తి హోమం 29, స్వయంవర పార్వతి హోమం 30, ధన్వంతరి హోమం31, మహా రుద్ర హోమం జూన్ 1 న లఘు చండి మహా పూర్ణహుతి హోమంతో హోమాలు ముగుస్తాయని అధికారులు తెలిపారు. హోమాల్లో పాల్గొనే భక్తులు త్రివేణి సంఘమంలో పుణ్య స్నానాలు ఆచారించి దేవస్థానం కౌంటర్ లో 2000/ రూపాయల రశీదు పొంది హోమంలో పాల్గొనాలని భక్తులకు దేవస్థానం అధికారులు సూచించారు. పూజా సామగ్రి...హోమానికి అవసరమైన ద్రవ్యాలు మరియు ఇతర పూజా సామగ్రిని ఆలయ అధికారులు అందజేస్తారని తెలిపారు.

## 12 రోజులు 12 పీఠాధిపతులు

**సరస్వతి అంత్యపుష్కరాలలో పుష్కర స్నానాలను ఆచరించనున్న పీఠాధిపతులు**

**21న పుష్కరాన్ని ప్రారంభించనున్న జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పీఠాధిపతి**

మహాదేవపూర్, మే 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న,సరస్వతి అంత్య పుష్కరాలు కాళేశ్వరం క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగనున్నాయి. మే 21 నుండి జూన్ 1 వరకు 12 రోజుల పాటు ఈ వేడుకలు కొనసాగుతాయి. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ పుణ్య ఘడియల్లో త్రివేణి సంగమం, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల కలయిక వద్ద స్నానం చేయడం అత్యంత పవిత్రంగా భావిస్తారు.

**12 రోజులు పీఠాధిపతుల పుణ్యస్నానాలు...**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ ఒక్కో ప్రముఖ పీఠాధిపతి ఆధ్యాత్మిక, పర్యవేక్షణలో పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేలా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. 21 న మొదటి పుష్కర స్నానం, జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పీఠాధిపతి, ఉదయం ఆచారించి అంత్యపుష్కరాలు ప్రారంభిస్తారని ఆలయ అధికారులు తెలిపారు. 12 మంది ప్రధాన పీఠాధిపతుల రాకతో కాళేశ్వరం వచ్చే భక్తులకు అనుగ్రహ భాషణం చేయడంతో పాటు పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాల కోసం నిధులు మంజూరు చేసి, ఘాట్ల వద్ద భక్తులు, పీఠాధిపతుల బస కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ సూర్యోదయం నుండి సాయంత్రం వరకు పుణ్యస్నానాలకు అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు.

## జనాభా లెక్కల స్వీయ గణనకు నేడే ఆఖరి తేది

**ఎం ఆర్ ఓ ఎండి. రియాజుద్దీన్**

గీసుగొండ ప్రభాతవార్త




గీసుగొండ మండల ప్రజలకు మండల అధికారి ఎం డి రియాజుద్దీన్ విజ్ఞప్తి ఇప్పుడు ప్రజలే ఎవరికివారు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది! ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా మీ కుటుంబ వివరాలను నమోదు చేసుకోండి.

## మహాదేవపూర్‌లో వివాహిత అదృశ్యం...!

**అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఘటన**

**భర్త ఫిర్యాదుతో కేసు నమోదు**

మహాదేవపూర్, మే 9, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓ వివాహిత అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నార రవికాంత్ (31)కు పదేళ్ల క్రితం కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి చెందిన మాధురితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేసిన తర్వాత తమ ఇంట్లోనే నిద్రపోయారు. అయితే, అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో రవికాంత్ నిద్రలేచి చూడగా, పక్కనే పడుకున్న తన భార్య మాధురి కనిపించలేదు. ఆందోళనకు గురైన ఆయన వెంటనే ఇంటి పరిసరాల్లోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. బంధుమిత్రుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం రవికాంత్ మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రైతులకు మిల్లర్లు సహకరించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, మే 9 ప్రభాతవార్త:

రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు కాటన్ మిల్లర్లు సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల, మొగులపల్లి మండలాలు పర్యటనల అనంతరం ఎమ్మెల్యే చిట్యాల మీదుగా వెళుతున్నారు. మండల కేంద్రంలోని మృగన్ కాటన్ ఇండస్ట్రీ వద్ద వారిగా ట్రాక్టర్లు ఆగి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఇండస్ట్రీలోకి వెళ్లి పరిశీలించారు. కాటన్ కొనుగోళ్లు ముగిసినందున రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు రైతులకు అవకాశం ఇవ్వాలని మిల్లర్లను కోరారు. గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న అకాల వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా. మిల్లర్లు సహకరించాలని మృున్ కాటన్ ఇండస్ట్రీ యజమానితో చరవాణి ద్వారా కోరారు. ఎమ్మెల్యే తమ గోడును ప్రత్యక్షంగా వీక్షి ంచి , తమకు సహకరించిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, తదితరులు ఉన్నారు.



# రాళ్లబంధం వాగు పై వంతెన నిర్మించండి

## మంత్రి పొంగులేటికి వినతి

**నేలకొండపల్లి, మే 9 ప్రభాతవార్త:**

చెరువుమాధారం మంగాపురంతండా గ్రామాల మధ్య ఉన్న రాళ్ల బంధం వాగు పై వంతెన నిర్మించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శనివారం కొరట్లగూడెం గ్రామం నందు విద్యుత్ సంస్థ డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగాపురం తండా గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. చప్టా పై వంతెన, నందిగామ కెనాల్ పై నూతన బ్రిడ్జి, కొత్త రహాదారిని నిర్మాణం చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఆయన



తెలిపారు. మంగాపురం తండా గ్రామస్తుల తరుపున ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట పిఏసిఎస్ చైర్మన్ ధీరావత్ బాలాజీ, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ మైసా శంకర్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, బొడ్డు బొందయ్య, లక్కం ఏడుకొండలు, కొత్తపల్లి సుబ్బారావు, నంబూరి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి, పాల్తీయా రాజా, జెర్రిపోతుల అంజిని, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, ఆనం వెంకటరెడి. కర్ల ఆశోక్. వుల్లోజి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో టెండర్లకు ఆహ్వానం

**బచ్చన్నపేట, మే 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలోని శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వివిధ సేవల నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తూ దేవస్థానం ఈవో చిందం వంశీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 13న నిర్వహించనున్న టెండర్లలో భాగంగా లైసెన్స్ పద్ధతిలో పలుసేవలను కాంట్రాక్టు ఆధారంగా అప్పగించనున్నట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ ఉదయం 12గంటల నుంచి దేవస్థానం పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. టెండర్లలో భాగంగా టెంకాయలు అమ్ముకునే లైసెన్స్, శ్రీ స్వామివారి రథం పుల్లింగ్ సేవలు, తలనీలాల ప్రోగుసేవ, అలాగే కాజరీ ముక్కల విక్రయానికి సంబంధించిన పాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి టెండర్‌కు రూ.1000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, టెండర్ దరఖాస్తులు ఈనెల10 నుంచి 12వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. టెండర్లలో పాల్గొనదలచిన వారు ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలని, పూర్తి వివరాలకు దేవస్థానం కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన

**తిరుమలాయపాలెం, మే 09(ప్రభాత వార్త)**

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని కాకరవాయి, సుద్దవాగు తండా గ్రామాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదట కాకరవాయి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వార్షిక ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం సుద్దవాగు తండాలో పర్యటించారు. ఇటీవల సర్పంచి ఆర్మీ రవి ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహిళలు బోనాలతో



ఊరేగింపుగా రాగా, కందాళ ఉపేందర్ రెడ్డి బోనం ఎత్తుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సుద్దవాగు తండా గ్రామంలో హనుమంతుని గుడి కట్టిస్తానని మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గిరిజన తండాల అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన పనులను గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల్లో



మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, కార్యదర్శి దేవవరం దేవేందర్ రెడ్డి, తిరుమలాయపాలెం డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, జక్కుల యాదగిరి, బొల్లికొండ రమేష్, వీరబోన శ్రీను, పోలేపొంగు వెంకటేశ్వర్లు, బానోత్ రవి, మాజీ ఎంపీటీసీ ధారావత్ శంకర్, మాజీ సర్పంచులు మంచ్చ నాయక్, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, ధారావత్ శ్రీను, ఉప సర్పంచ్ అన్నం లింగారెడ్డి, నాయకులు కీసర సంకీర్తన రెడ్డి, సందీప్ రెడ్డి, వషపొంగు మల్లయ్య, మోటపోతుల శ్రీను, మట్టే ఉపేందర్, బొల్లికొండ శేఖర్, పల్లి అశోక్ పాల్గొన్నారు.

# తుమ్మలను తొలగించేందుకు అనుమతులు ఇవ్వండి



**నర్మెట, మే 9 ప్రభాతవార్త :**

ఊర చెరువులో ఏపుగా పెరిగిన వందలాది తుమ్మచెట్లను తొలగించేందుకు అనుమతులు ఇవ్వాలంటూ సర్పంచి గోపగోని శ్రీధర్ గౌడ్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్మెట గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి డిఈ గుగులో శ్రవణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. వందలాది పెద్ద పెద్ద తుమ్మ చెట్లు నీటిలో మునిగిపాడైపోతూ ముల్లు రాలి నీటిని కలుషితం చేస్తున్నాయని, జీవాలు, పశువుల, చేపలపెంపకం దారులు లోపలకు వెళ్లాలంటే ప్రమాదకరంగా ఉందని, చెట్లను తొలగిస్తేనే ఉపాధిహామీ పనులు సాధ్యపడతాయని అన్నారు. వర్షాకాలం ఆరంభం కాకముందే వాటిని తొలగించేందుకు అనుమతులు ఇవ్వాలని ఈ సందర్భంగా రైతులు ఆయనను కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలెపాక స్వామి, రైతులు మల్లాడి కృష్ణారెడ్డి, చల్ల ఆగయ్య, చల్ల నరసయ్య, జంజాల బాలస్వామి, చెవుల రాజు, తప్పుడు మహేష్, సంగీ అంజయ్య, సంగీ మల్లేశం, ప్రజ్ఞాపూర్ యాదగిరి, కందకట్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# "ఆదివారం కూడా డ్యూటీనా?

## ప్రజా దర్బార్‌పై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

**తిరుమలాయపాలెం, మే 09(ప్రభాత వార్త)**

నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంపై ప్రభుత్వ ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నెలకు మూడు సార్లు సెలవు దినాల్లో ఈ దర్బార్‌లు నిర్వహిస్తుండటంతో ఉద్యోగ వర్గాల్లో అసహనం పెల్లుబుకుతోంది. "ప్రజా సమస్యలు తీర్చాలి. కానీ అది మా వ్యక్తిగత జీవితాన్ని బలి చేసి కాదు. నెలలో 4 ఆదివారాలు ఉంటే అందులో 3 రోజులు దర్బార్ డ్యూటీ. పిల్లల ముఖం చూడటానికే టైం లేదు. భార్యతో గొడవలు వస్తున్నాయి" అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఓ సీనియర్ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు. "పని వేళల్లో దర్బార్ పెడితే అభ్యంతరం లేదు. కానీ సెలవు రోజు తమ హక్కును కాలరాయడం ఎంతవరకు సమంజసం?" అని ఉద్యోగ సంఘం నేత ఒకరు ప్రశ్నించారు. సెలవు కోసం అప్లికేషన్ పెడితే ఖరిజెక్టెడ్ ప్రజా దర్బార్‌ఖి అని స్టాంప్ వేస్తు న్నారని పలువురు ఉద్యోగులు వాపోతు న్నారు. ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని మంత్రి వర్గం చెబుతున్నప్పటికీ, దీని వెనక ఉద్యోగుల కష్టం, కన్నీళ్లు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉద్యోగ సంఘాలు త్వరలోనే కలెక్టర్‌కు, సీఎస్‌కు ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

# మంచంపైనే దర్బార్‌కు... పింఛన్‌కు వృద్ధుడి పోరాటం

## స్పందించిన మంత్రి

**తిరుమలాయపాలెం, మే 9 (ప్రభాత వార్త)**

తెట్టెలపాడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల కట్ట వీరయ్య పక్షవాతంతో గత కొన్నేళ్లుగా మంచాన పడ్డారు. పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా అధికారుల నుంచి స్పందన రాలేదని ఆరోపిస్తూ, చివరకు గ్రామస్తుల సహాయంతో శనివారం మంచంపైనే దర్బార్‌కు తరలివచ్చి మంత్రిగారు మమ్మల్ని ఆదుకోండి... మీరే దిక్కు" అంటూ వృద్ధుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీటితో వేడుకోగా సభా ప్రాంగణంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించారు. స్వయంగా వృద్ధుడి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులను పిలిపించారు. అర్హత ఉన్న వీరయ్యకు తక్షణమే పింఛన్ మంజూరు చేసి, పెండింగ్ బకాయిలు కూడా చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని తమ సమస్యకు ప్రజా దర్బార్ వేదికగా న్యాయం జరగడంతో వృద్ధుడి కుటుంబం, గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ఒక్కరికి



కూడా అన్యాయం జరగనివ్వను" అని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్, సర్పంచ్ చిర్ర నర్సమ్మ, ఉపసర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు దొరికొండ వెంకటనారాయణ, అంగడి నరేష్, పగిడిపల్లి బాబు, పగిడిపల్లి సుమతి, వంగూరి మధుబాబు, వంగూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథంను పరామర్శించిన రవీంద్ర కుమార్

**కొండమల్లేపల్లి, మే9, ప్రభాతవార్త:**

చెన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు విశ్వనాథం ఇటీవల అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను శనివారం దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు, మే9, ప్రభాతవార్త:**

మునుగోడు మండలం చీకటి మామిడిలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పి పెట్రోల్ బంకును శనివారం స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన ట్రాక్టర్‌కు స్వయంగ డీజిల్ కొట్టి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండలంలోని పులిపలుకుల గ్రామంలో గల వీఎస్ ఫంక్షన్ హాల్‌లో బీరెల్లిగూడెంకు చెందిన బొల్లం జంగయ్య కుమారుడు బొల్లం మహేష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కలవలపల్లి గ్రామానికి చెందిన శివర్ల లింగయ్య కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

ఫార్మర్ రిజిస్ట్రీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన

విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 9:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనగణన, విద్యా వారోత్సవాల నిర్వహణ అంశాలపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వీయ గణనలో పాల్గొని వివరాలు నమోదు చేసుకోవాలని



తెలిపారు. అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే విద్యా వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థ వంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీవో ప్రకాష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ ఎస్. కృష్ణవేణి, డీఏఓ సురేష్ కుమార్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు.

కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 9:** యాసంగి (రబీ) 2025 26 సీజన్‌లో జిల్లాలో ప్రారంభించిన 149 వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో పిఎసిఎస్, ఐకెపి, జిసిసి, ఎఫ్ పి ఓ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమర్థ వంతంగా కొనుగోళ్లు నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. శనివారం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యాన్ని రక్షించేందుకు టార్పాలిన్లు సక్రమంగా కప్పాలని, ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రపరిచి నీతిశీ ప్రమాణాల మేరకు వ్యవసాయ శాఖ అధికారుల నుంచి టోకెన్ పొందిన తర్వాతే కాంటాలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యాన్ని లారీలలో లోడ్ చేసి వెంటనే మిల్లులకు తరలించాలని, ఎలాంటి అలసత్వం వహించినా సంబంధిత కేంద్ర నిర్వాహకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో సమస్యలు ఎదురైతే పరిష్కారానికి కలెక్టరేట్‌లో 9347416178 నంబర్‌తో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని, జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణవేణి, డీఆర్డీఏ పీడీ చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రామ నామస్మరణతో పుణ్యక్షేత్రంగా మారిన పసర వీధులు

ఆధ్యాత్మిక శోభతో వైభవంగా హనుమాన్ భక్తుల సంకీర్తన.





**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని పసర గ్రామంలో శనివారం హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. తెల్లవారుజాము నుంచే గ్రామంలోని హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఒకచోట చేరి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కాషాయ జెండాలు, భజన మండళ్లతో గ్రామ వీధుల గుండా భారీ ఊరేగింపుగా నగర సంకీర్తన చేపట్టారు. భక్తులు "జై శ్రీరామ్", "జై హనుమాన్" అంటూ గర్జించిన నినాదాలతో పస్రా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని భజనలు, కీర్తనలు చేస్తూ హనుమంతుని భక్తిని చాటారు. డోలు వాయిద్యాలు, భక్తి గీతాలు, రామనామ స్మరణతో గ్రామ వీధులన్నీ పుణ్యక్షేత్ర వాతావరణాన్ని తలపించాయి. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ నగర సంకీర్తనలో భక్తులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ సామాజిక ఐక్యతను కూడా ప్రతిబింబించారు. పలుచోట్ల గ్రామస్తులు భక్తులకు తాగునీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించి తమ సేవాభావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, హనుమంతుని భక్తి, ధైర్యం, సేవా తత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో సంస్కార విలువలు పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. పస్రా గ్రామంలో నిర్వహించిన ఈ నగర సంకీర్తన భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏ కుల ధనంజయ, గండు రాంబాబు గౌడ్, మాచర్ల వెంకన్న, డాక్టర్ కుమార్ స్వామి, కొండి మహేందర్, గజ్జి కుమార్ స్వామి, బండి మణికంఠ, ఎడవల్లి వెంకటరెడ్డి, పగడాల మల్లారెడ్డి, గోసుల రవి, మహేందర్, అభిలాష్, సప్పిడి సతీష్ రెడ్డి, పట్టపు మల్లారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, భరత్ రెడ్డి, సతీష్, సాంబశివరావు, రమేష్, నర్రా కిషోర్, నరసయ్య, గోనెల రాజ్ కుమార్, గణేష్, తోట్టి అఖిల్, రేగుల రాజేష్, ఏనే శ్రీనివాస్, ఏలేటి రాజు, సంపత్, వాసు, ప్రకాష్, రామారావు, రాజేష్, ప్రశాంత్, సిద్దు, భక్తులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు

వెంటనే వివరాలు నమోదు చేసుకోవాలని సూచించిన

జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 9:** 2027 జనగణనలో భాగంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ స్వీయ గణనకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. https:// se.census. gov.in ద్వారా ఇంటి వద్ద నుంచే మొబైల్ ఫోన్ సహాయంతో సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు. జనగణన దేశ అభివృద్ధి, ప్రణాళికలు, వనరుల పంపిణీకి కీలకమని పేర్కొన్నారు. అందించిన వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని, జనాభా లెక్కల కోసం మాత్రమే వినియోగిస్తారని స్పష్టం చేశారు.

# బాధితులకు అండగా కాంగ్రెస్

ఎడ్ల నరేష్.



మంగపేట మే9, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని అకినేపల్లిమల్లారం గ్రామానికీ చెందిన దర్శనాల నరేష్ కొన్ని రోజులక్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య చొరవతో జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ సహకారంతో శనివారం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్ ఆధ్వర్యంలో మృతుడి భార్య దర్శనల చాందిని తల్లిదండ్రులు ముత్తయ్య, ఎల్లమ్మ కుటుంబాన్ని కలిసి పరామర్శించి నివాళులు అర్పించి 50 కిలోల బియ్యం సహాయంగా అందచేశారు ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల నాయకులు మద్దెల ప్రవీణ్, గద్దల సాయి, బూర్గుల సతీష్, ముగల చంటి, గద్దల మురళి మరియు గ్రామస్తులు దర్శనల నరసింహారావు వరదయ్య, రమేష్, సమ్మయ్య, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** నేడు హైదరాబాద్ లో సాయంత్రం 3:00 గంటలకు జరిగే మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ కోట్లాది రూపా యలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. నరేంద్ర మోడీ రాక భారతీయ జనతా పార్టీ శ్రేనులకు కొత్త ఉత్సాహం ఇస్తుందని, ఈ బహిరంగ సభ తో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతాయని జోష్యం చెప్పారు. తెలంగాణ ప్రజలు నరేంద్ర మోడీ పరిపాలన పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అండగా నిలబడతారని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు, మోడీ అభిమానులు భారీగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.

# ఆదివాసి గూడెంలో గ్రామస్తుల దాహార్తిని తీర్చిన మంత్రి సీతక్క

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 9:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ అన్నారు. మండలంలోని గుర్రాల బావి ఆదివాసి గూడెంలో తీవ్ర నీటి ఎద్దడితో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి గ్రామస్తులకు సోలార్ పంప్ సెట్ బోర్ ఏర్పాటు చేయడంతో, శనివారం స్థానిక సీఐ శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడంతో ఆదివాసుల ఆనందానికి అవధుల్లేవు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా తాము ఎదుర్కొంటున్న త్రాగినీటి సమస్యను మంత్రి సీతక్క పరిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ గూడెంలో మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించి తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాలి అనే సంకల్పంతో కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేయడం, త్రాగునీటి సమస్యను పరిష్కరించడం తాము మంత్రి సీతక్క కు రుణపడి ఉంటామని వారన్నారు .ఆదివాసి గిరిజనుల పట్ల



ప్రత్యేక శ్రద్ధ కనబడుచుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్కకు , జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ మరియు కాంగ్రెస్ నాయకులకు స్థానిక సీఐ శ్రీనివాస్ కు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దేవులపల్లి విజయ్ కుమార్, పలక చిన్నన్న, అట్టం రాంబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, సోదారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దిగి దూడను, కాపాడబోయి బలైన తండ్రి కొడుకు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మండలంలోని కర్లపల్లి గ్రామంలో శనివారం విషాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం" తండ్రి రస్పూత్ రాజు, వయసు 45సం" ఆయన కుమారుడు పవన్24 సం" వారి ఇంటి పక్కన ఉన్న భానోత్ నరసింహ బావిలో ఆవు లేగ దూడ పడిందని ఇంటి పక్కన ఉన్న స్థానికులు అనడంతో, మానవత్వంతో దూడను రక్షించేందుకు తండ్రి రాజు వెంటనే బావిలోకి దిగారు.ఆ మూడు ఫీట్ల వెడల్పుతో ఉన్న భూమికి రెండు ఫీట్ల ఎత్తుతో ఉన్న బావి లోతు 35 ఫీట్లు ఉండడంతో ఊపిరి ఆడక పోవడంతో ఆయన చిక్కుకుపోయారు. బావిలో నుంచి తండ్రి పైకి రాకపోవడంతో, తండ్రిని కాపాడేందుకు కొడుకు కూడా బావిలోకి దిగాడు. అప్పటికే గ్రామస్తులు ఇద్దరు బావిలోకి సగం దూరం వెళ్లడంతో, ఊపిరి



ఆడడం లేదని అనడంతో గ్రామస్తుల సహాయంతో ఇద్దరు గ్రామస్తులను బయటకు తీశారు. తండ్రిని రక్షించుకోవాలని కొడుకు బావిలో దిగి తాళ్ల సహాయంతో బావి మధ్యలోకి తండ్రి కొడుకు రాగా తాళ్లు తెగిపోవడంతో బావిలోకి వెళ్లిపోయారు.స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మృతదేహాలను వెలికి తీసారు. పవన్ ఏటురు నగరం మండలం ఐలాపూర్ గ్రామంలో పోస్టల్ డిపార్ట్మెంట్ లో బి.పి.ఎం.గా చేస్తున్నారని స్థానికులు అన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కలచివేశాయి. సంఘటన స్థలానికి ములుగు డి.ఎస్.పి రవీందర్, పసర సి.ఐ. పత్తిపాక దయాకర్, ఫైర్ సెక్షన్ ఆఫీసర్ కే నాగరాజు, కుమారస్వామి,బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా దిగరాదని అధికారులు సూచించారు. అలాగే కేసు చేసి నమోదు దర్యాప్తు పెట్టారు.

# పసర ఎస్ఐ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

పసర సబ్ ఇన్స్పెక్టర్ తన పుట్టినరోజును పురస్కరించుకుని సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం 12వ వార్డు సభ్యురాలు జిమ్మ జ్యోతి సలీంలచే వాటర్ బాటిళ్లు, టవల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, గత 50 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు పసుల రాజయ్యని, అలాగే గ్రామపంచాయతీ గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ధనమ్మ కార్మికురాలని ఘనంగా సత్కరించారు. పేదలు, వృద్ధులు, మేడారం ఆటో కార్మికులకు ఎస్.ఐ. స్వయంగా వాటర్ బాటిళ్లు, టవల్స్ అందజేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు వాటర్ బాటిళ్లు, ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం టవల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ.మాట్లాడుతూ,"పుట్టినరోజు వేడుకల కంటే సమాజానికి ఉపయోగపడే పనులు చేయడంలోనే నిజమైన సంతోషం ఉంది. ప్రజలకు సేవ చేయడమే పోలీస్ ధర్మం" అని అన్నారు.కార్యక్రమంలో 12వ వార్డు స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్.ఐ. సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.



# పలు వివాహ నూతన వధూవరులను ఆశీర్వదించిన బాడిస నాగ రమేష్

**మంగపేట మే9, ప్రభాతవార్త.**



మంగపేట మండలం లోని పలు వివాహ నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు. మంగపేట మండలం రమణక్క పేట గ్రామస్తులు ప్రశాంత్ గీతికా వధూవరులను మంగపేట మండలం రాజుపేట ఎస్ సీ కాలనీ కి చెందిన గాంగెర్ల రాములు కుమారుడు సంధిబ్ స్పందన దంపతులను మంగపేట మండలం నడిమి గూడెం గ్రామం లో కుంజా రామనాథం మాలతీ నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిస నాగ రమేష్ ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం 2వ వార్డ్ సభ్యులు ప్రియాంక బాలకృష్ణ, మీడియా మిత్రులు బట్ట గోపి, కొమరం చంటి, మహేష్, బన్ను, సంతోష్, బాడిశ నవీన్, ఇందారపు రమేష్, ప్రశాంత్, సురేష్, పవన్, చంటి, నాగేంద్ర బాబు,విష్ణు, సాయి, తరుణ్, శ్రవణ్, దయాకర్, సంపత్ సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# ఘనంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి పెళ్లిరోజు వేడుకలు

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**



ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి పెళ్లిరోజు వేడుకలు మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు - శ్రీలత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు, శ్రీలత దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని పార్టీ నాయకులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేడీ మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, జిల్లా నాయకులు నా రోజు హరినాథ్, భూక్య దేవేందర్, అజ్మీరా సోమ్లా, ఆకుల రమేష్, దొంతురాల రవీందర్, ఇమ్మడి ప్రవీణ్, ఇనుముల నారాయణ, ఎం.పెల్లి శంకర్, జిల్లా యూత్ నాయకులు చోటు మొహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**



మల్లంపల్లి మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో గర్భకోశ సంబంధిత సమస్యలు ఉన్న 16 పశువులకు చికిత్స అందించగా, పాడి పశువులైన 22 జంతువులకు వైద్య సేవలు అందించారు. అలాగే 25 దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండాకాలంలో పశువులు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్, జేవో సహదేవ్, ఎల్ఎస్ఏ సుదర్శన్, గోపాల మిత్రులు సత్తిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ మేత్రాస నపీఠాధిపతులుగా దుగ్గింపూడి.విజయపాల్ రెడ్డి





**కాజిపేట్ మండల్ మే9(ప్రభాతవార్త)**

వరంగల్ మేత్రాసన పీఠాధిపత ులుగా,మహా, పూజ్య,దుగ్గింపూడి.విజయపాల్ రెడ్డిని,వరంగల్ నూతన బిషప్‌గా(పీఠాధిపతిగా)పోప్ ఫ్రాన్సిస్ నియమించారు.ఆయన వరంగల్ డయాసిస్‌కు చెందిన సీనియర్ పూజ్యులు ఆధ్యాత్మిక సేవల్లో సుదీర్ఘఅనుభవం,ఉన్నవారు.పోప్ లియో,తరపున వారి యొక్క ఆదేశ,పత్రాన్ని,ప్రకటించారు,శనివారం మధ్యాహ్నం 3:00గం.లకు, కాజిపేట్,ఫాతిమా నగర్ కథీడ్రల్ దేవాలయంలో కెనోనికల్ అనౌన్స్మెంట్ పూజ్యులో వరంగల్ మేత్రాసనంలో నూతనంగా మేత్రానులుగా ఎన్నిక చేయబడిన దుగ్గింపూడి.విజయపాల్ రెడ్డికి విశాఖ అగ్రపీఠాధిపతి ఉడుముల.బాల, ఖమ్మం పీఠాధిపతులు,సగిలి.ప్రకాశ్ ఆశీర్వదించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేత్రాసన,గురువులు,కన్యా స్త్రీలు, బ్రదర్స్,విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన మేత్రానులకు అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భాగస్తులై వారి యొక్క అభినందనలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ మేత్రాసన గురువులు , మఠవాసుల,అనేక మంది విశ్వాసులు పాల్గొని వారి హర్షాన్ని వ్యక్తపరిచి అభినందనలు తెలిపారు

# గోడలన్నీ కమలం మయం మోదీ

## సభకు బీజేపీ భారీ ప్రచారం




**పరకాల మే 9 (ప్రభాత వార్త )**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పరకాల పురపాలక సంఘం 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ పిలుపునిచ్చారు.పట్టణంలోని ఆకులవాడ, బంధం రోడ్డులో రోడ్డులో శనివారం నిర్వహించిన వాల్ పెయింటింగ్ కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లావణ్య శ్రీధర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ.9 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభకు పరకాల పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రధాని మోదీకి తెలంగాణ ప్రజలు ఘన స్వాగతం పలకాలని అన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా రాష్ట్రానికి వస్తుండటం విశేషమని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ లో విజయానంతరం దేశవ్యాప్తంగా బీజేపీకి మరింత ఆదరణ పెరిగిందని తెలిపారు.

# జంతువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు .

**పరకాల సీఐ క్రాంతికుమార్**

**పరకాల మే 9 (ప్రభాత వార్త )**




జంతువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పని పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇతర జిల్లాల నుంచి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పరకాల చలివాగు వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసి 24 గంటల నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చెక్ పోస్టులో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్టు వెల్లడించారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, వ్యక్తిగత దాడులు, గుంపుల దాడులుగా చేయడం కూడా శిక్షార్హమైన నేరమని ప్రజలకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు యువతకు శాంతి, సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్ బుక్ తదితరాల్లో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. ఇందుకోసం పోలీస్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. బక్రీద్ పండుగను పరస్పరం మతాలను గౌరవించుకుంటూ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పట్టణంలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు

# పంటలు కొనకుండా పండుగలే

**.పరకాల మే 9 (ప్రభాత వార్త )**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, కొనుగోలు నిబంధనలు వలన రైతులు ఆరిగోస పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల చక్రపాణి అన్నారు.శనివారం పరకాల పట్టణంలో ముఖ్యకార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది.సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాల్లో సమస్యలతో రైతులు తలడిల్లుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పేరుతో రైతు వారోత్సవాలు పేరు తో సభలు నిర్వహించడం సిగ్గుచేటుగా ఉందని ఆయన అన్నారు.ఒకవైపు రైతులు కోతలు పూర్తయి పండించిన ధాన్యం కళ్ళల్లో కుప్పలుగా ఉండగా,రోజు కోక చోట అకాల వర్షం కురుస్తూ కంటికి కునుకు లేకుండా చేస్తుంటే రైతు కష్టాలు తీర్చాల్సిన ప్రభుత్వం వారోత్సవాలు పేరిట ఉత్సవాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పంటల కొనుగోళ్లలో సర్కార్ ఆలస్యం రైతులకు శాపంగా మారిందన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కొనుగోళ్లు మొదలు పెట్టకపోవడం,మొదలుపెట్టిన చోట కొర్రీలు,కోతలతో జాప్యం చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 20 రోజుల నుంచి నెలరోజుల పాటు కల్లాల్లోనే రైతులు పడిగాపులు కాస్తున్నారని,తామంతా రోడ్లపై అరిగోస పడుతుంటే..ఇదే సమయంలో పండుగలెలా చేస్తారు? అంటూ రైతులు మండిపడుతున్నారన్నారు .పంటలు కొనడం చేతగావడంలేదు గానీ.. పండుగలు చేయడానికి ఉత్సాహం చూపుతారా? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నింటా నష్టాలు చవిచూస్తున్న రైతులు కష్టాలు,కన్నీళ్లతోనే ఉత్సవాల్లో పాల్గొనలా?అంటూ ఆయన ప్రశ్నించారు. మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కు పరిష్కారం చూపాలని, కాంటాలు పూర్తి అయిన బస్తాలు తరలింపు కు అవసరమైన లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొచ్చు ఈశ్వర్, హేమంత్, కృష్ణ, మడికొండ ప్రశాంత్, సామల రాజు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు






# డి ఎం ఎఫ్ టి నిధులతో కొత్త తాగునీటి పైపులైన్ ప్రారంభం



**ధర్మసాగర్ మే 9 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు డి ఎం ఎఫ్ టి నిధులతో ఏర్పాటు చేస్తున్న కొత్త పైపులైన్ పనులను శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని గౌరవనీయులు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు,తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సహకారంతో గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఈ పైపులైన్ ఉపయోగపడుతుందని,కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచి జ్యోతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,కాలనీ వాసులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు తరలిరావాలి

**పరకాల మే 9 (ప్రభాత వార్త )**



మూడవసారి ప్రధానమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆదివారం తెలంగాణకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలికేందుకు లక్షలాది గా తరలిరావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. బీజేపీ ఆధ్వర్యంలో జనాగ్రహ బహిరంగ స భ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరగనుందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. 12 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశాభివృద్ధికి కృషిచేసిందని సంతోష్ కుమార్ తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో మహిళా బిల్లుతో పాటు, డీ లిమిటేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకొని కుట్ర చేశాయని మండిపడ్డారు.ప్రజలకు సమగ్రంగా వివరించేందుకు రాష్ట్ర బీజేపీ జనాగ్రహ బహిరంగ సభ తలపెట్టిందని, బహిరంగ సభను విజయవంతం చేసేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 9000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభతో రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు.రానున్న జీహెచ్ఎంసీ, పరిషత్ ఎన్నికల్లో బీజేపీ గణనీయమైన సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనాగ్రహ బహిరంగ సభను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ లలో వణుకు మొదలైందని ఆరోపించారు. ఆదివారం జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ కోరారు

# వరి ధాన్యం, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి**




వరంగల్ సిటి మే9 ప్రభాతవార్త

వరి ధాన్యం, మొక్కజొన్నలు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.శనివారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో వరి ధాన్యం, మొక్కజొన్నలు పంట పొలాల్లో,రోడ్లపై ఆరబోసి రైతులు అమ్మకం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.గన్ని సంచులు కొరత,కొనుగోలు కేంద్రాల్లో లారీలు లేక రైతన్నలు నిద్రలేని రాత్రులు గడుపుతూ పడిగాపులు కాస్తున్నారు.దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి అధికారులు పర్యవేక్షణ చేస్తూ,రైతులను ఆదుకోవాలని పది రోజులలో కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.వర్షాలు ముంచుకొస్తున్న చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేద వర్గాలకు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయింపు,లేదా ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషా మియా,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి,పంజాల రమేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్,పనాస ప్రసాద్, రమేష్,బిద్రి ,సంఘీ ఎలేందర్,వారి,రాజేందర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగుపై నూతన చెక్ డ్యామ్ ప్రారంభం

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేస్తాం**

**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**



వర్ధన్నపేట/మే 09 ప్రభాత వార్త

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగంతో పాటు పేదల సొంతింటి కల సాకారానికి పెద్దపీట వేస్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారం కార్యక్రమం సందర్భంగా శనివారం వర్ధన్నపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు శ్రీకారం చుట్టారు.

**ఆకేరు వాగుపై నూతన చెక్ డ్యామ్ ప్రారంభం**

వర్ధన్నపేట పట్టణ శివారులోని ఆకేరు వాగుపై సుమారు రూ. 46 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్‌ను ఎంపీ, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. గతంలో ఇక్కడ ఉన్న చెక్ డ్యామ్ దెబ్బతినడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం, యుద్ధ ప్రాతిపదికన ఈ ఆధునిక నిర్మాణాన్ని చేపట్టింది. ఈ చెక్ డ్యామ్ ద్వారా వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, భూగర్భ జల మట్టం పెరిగి బావులు, బోర్లలో నీరు సమృద్ధిగా ఉంటుందని కుకుండా ప్రతి ఎకరాకు సాగునీరు అందివ్వి , రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు. అనంతరం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల ఉప్పరపల్లి గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గృహప్రవేశం చేయించారు. కట్రాల గ్రామానికి చెందిన మహమ్మద్ షమీమ్ హమ్మద్ కుటుంబం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కందగట్ల సుబ్రహ్మణ్యంవెంకటేశ్వర్లు, తాళ్లపల్లి సుజాత రాజు కుటుంబాలు తమ నూతన గృహాల్లోకి ప్రవేశించాయి. లబ్ధిదారులకు నూతన బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పి.ఎ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా,టెంపుల్ చైర్మన్ ప్రభాకర్, తహశీల్దార్ విజయసాగర్,ఎంపీడీఓ వెంకట రమణ, ఇరిగేషన్ ఎస్.ఇ రాంప్రసాద్, ఈ.ఈ కిరణ్ కుమార్, డి.ఈ రాజు, ఏ.ఈ అమర్నాథ్ , అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు , మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

వరంగల్ వార్త

## రాంపూర్ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలోని రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేశారు. వారు మాట్లాడుతూచిన్న గ్రామమైన రాంపురంలో ఎంతో అద్భుతంగా ఆంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మించిన సర్పంచ్ రడం భరత్ ను ప్రత్యేకంగా అభినందించారు.సర్పంచ్‌గా గెలిచిన కేవలం మూడు నెలల వ్యవధిలోనే కొత్త గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు, ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణాన్ని అందులో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపనను పూర్తి చేయడం గొప్ప విషయమని మంత్రి కొండ సురేఖ కొనియాడారు.గ్రామ అభివృద్ధిపై ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

**ఉదారత చాటుకున్న శుభనందిని సంస్థల ఛైర్మన్**

వర్ధన్నపేట/మే 09 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులకు గ్రామస్తులు ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. రూ. 1,00,001 విరాళం అందజేత గ్రామస్తుల కోరిక మేరకు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే శుభనందిని సంస్థల వ్యవస్థాపకులు కొడగాని కవిత రాంబాబు దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. ఆలయ నిర్మాణ నిధి కోసం వారు ప్రకటించిన రూ. 1,00,001 (అక్షరాలా లక్షా ఒక రూపాయి) విరాళాన్ని శనివారం అందజేశారు. ఈ నగదును శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఛైర్మన్ కమ్మగోని సుధాకర్ కి వారు స్వయంగా అందజేసి, ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ సునీత , పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా , ఉపసర్పంచ్ సోల్రీ స్రవంతి రాంబాబు, మహేందర్ ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి మాస్ అండ

**ఫీజు నిమిత్తం రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేత**

వర్ధన్నపేట/మే 09 ప్రభాత వార్త



ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఒక ప్రతిభావంతుడైన విద్యార్థికి మహా ఆది సేవ సంస్థ (మాస్) అండగా నిలిచింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎర్ర యాకయ్య, కలమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు ఎర్ర ఉదయ్ కిరణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని సి.బి.ఐ.టి కళాశాలలో బి.టెక్ (ఈ.సి.ఈ) ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు అంతంతమాత్రంగా ఉండటంతో, కళాశాల ఫీజు చెల్లించడం ఉదయ్ కిరణ్‌కు భారంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తక్షణమే స్పందించారు. విద్యార్థి ఉన్నత చదువులకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో, సంస్థ తరపున 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సాయం అందజేసి , ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదన్నదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఉదయ్ కిరణ్ లాంటి కష్టపడే తత్వం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో అతను ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. తమకు అండగా నిలిచిన మహా ఆది సేవ సంస్థ సభ్యులకు విద్యార్థి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డా. సినపెల్లి విక్రమ్ కుమార్ , చేరుపెల్లి శివ శంకర్ , గాయాల సుమన్ , జోగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయబద్ధమైన రిజర్వేషన్లపై మోడీ స్పష్టత ఇవ్వాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 9 ప్రభాతవార్త :




బీసీ బిడ్డగా చెప్పుకునే ప్రధాని నరేంద్రమోడీ న్యాయబద్ధమైన రిజర్వేషన్లపై ఎందుకు దాట వేస్తున్నారని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ప్రశ్నించారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విచ్చేసి మాట్లాడుతూ దక్షిణాది పాగా వేయాలనే ప్రధాని మోడీ ఓబీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా దగా చేస్తున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంపంపిన ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా తొక్కిపెట్టడం ఎంతవరకు సమంజసం అంటూ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓబీసీలను ఓటు బ్యాంకుగా చూస్తుందే కానీ, మేమెంతో మాకంతా నినాదం అమలు చేసేందుకు సుప్రీంకోర్టును సాకుగా చూపుతున్నారని, అటువంటిది ఈడబ్ల్యుఎస్ 10శాతం రిజర్వేషన్లలో చట్టబద్ధత కల్పించిన మోడీవైఖరి బీసీ సమాజం గమనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబుయాదవ్, జిల్లా కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగాల సుధాకర్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ.సంపత్ కుమార్, పాస్ నాయకులు ఎలకంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య వెంకట్ నారాయణకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 9 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విశ్రాంత ఆచార్యులు ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణకు బీసీటాకు జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనాకాలంలో తెలంగాణ తెలుగు అకాడమీ నిర్వీర్యమైందని, దానిని పునరుద్ధించరించడానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని సమస్యలు పరిష్కరించాలి

## - 11న జరిగే సీపీఎం ధర్నా జయప్రదం చేయాలి

**జనగామ టౌన్, మే 9 ప్రభాతవార్త :**



జనగామ జిల్లావ్యాప్తంగా ధాన్యం, మొక్కజొన్నలు వేగవంతంగా కొనుగోలుచేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జనగామ జిల్లా రైతాంగానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లులకు వద్దకు వెళ్లి మిల్లులలో రైతులకు, వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్న అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌సిఐ నిబంధనల పేరుతో వ్యాపారులను కూడా ఇబ్బందుల గురిచేయడంతో వ్యాపారస్తులు కూడా ధాన్యం దిగుమతి చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. ధాన్యం, మక్కలు నిల్వ చేయడానికి సరియైన గోదాము లేకపోవడంతో ధాన్యానికి రక్షణ లేకపోవడం వలన నష్టం జరుగుతుందన్నారు. జిల్లాలో సరిపోను ట్రాన్స్పోర్ట్ వాహనాలు లేకపోవడం ఒక కేంద్రానికి ఒకే వాహనం కేటాయించడం హమాలీల కొరత వలన ధాన్యం దిగుమతి సక్రమంగా జరగడం లేదన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం చెప్పిన విధంగా డబ్బులు రైతులఖాతాల్లో పడటం లేదన్నారు. ఈనెల 25నుండి వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు పెట్టుబడులు అవసరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యంఉన్నట్టువంటి పరిస్థితి ఉందని, దీంతో రైతులు పెట్టుబడులకు ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. సమస్యలు పరిష్కరించాలని 11న జరిగే ధర్నాలు పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్లశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, ఎండి.అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులవద్ద వడ్ల దిగుమతి వేగవంతం చేయాలి

**బచ్చన్నపేట, మే 9 ప్రభాతవార్త :**



రైతుల పండించిన వరిధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లోపోసి రోజుల తరబడి అవుతున్న రైస్ మిల్లుల వద్ద రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యాన్ని దిగుమతి చేసుకునే ముందు గ్రేడింగ్ చెప్పకుండా దిగుమతి అనంతరం బి గ్రేడ్ పేరుతో ధాన్యాన్ని తీసుకోవడం రైతులను అప్పనంగా దోసుకుంటున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి సుంచు విజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం రైస్ మిల్లులను సందర్శించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రైస్ మిల్లు యజమానులను రైతులను ధాన్యం కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. సుంచు విజేందర్ మాట్లాడుతూ మండలంలో రైతుల ధాన్యం 20శాతంమాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందని 80శాతం ధాన్యం ఇంకా రైతుల వద్ద ఉందని, ప్రభుత్వ కొనుగోలు వేగవంతం లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రైస్ మిల్లు యజమానులు సిండికేట్ గా మారి ఇష్టానుసారంగా తరుగుపేరుతో 23కిలోల కట్ చేస్తున్నారని రైతులు బృందం దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఇప్పటికైనా రైస్ మిల్లులవద్ద వందల సంఖ్యలో లారీలలో ఉన్న ధాన్యంబస్తాల దిగుమతిని వేగవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ గోదాములలో వరిధాన్యాన్ని నిలువలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలో ఉన్న రైతాంగం, హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అన్నబోయిన రాజు, బాల నరసయ్య, మురళి, కనకయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, యాదగిరి, మధుసూదన్, నాగులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దారి.. నరకానికి రహదారి..!

## - రఘునాథపల్లి - వెల్ది రహదారి దుస్థితి
## - ఇంకెన్నాళ్లు మాకు ఈ బాధలు అంటూ ప్రజల ఆవేదన

**రఘునాథపల్లి, మే 9 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి - వెల్ది రోడ్డుమీద ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెద్ద గుంతలు ఉండటం, కంకర తేలి ఉండటంతో వాహనాలు చెడిపోతున్నాయని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. ఈ రహదారిపై ఒకటి, రెండుసార్లు వెళితేనే నరకప్రాయంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా రోడ్డుపనులు చేపట్టకపోవడంతో వాహనదారులతో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో అత్యవసర సమయాల్లో 108 వాహనం రావడానికి కూడా ఎన్నోఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ వాహనదారులు వాపోతున్నారు. ఈ దారి మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయని, ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులకు నరకాన్ని చూపిస్తోందని, రోడ్డుపై గుంతలు తప్పించబోయి చాలామంది ప్రమాదం బారినపడుతున్నారన్నారు. గుంతల మయమైన రోడ్డుపై నూతన బీటీరోడ్డును వేసి ప్రయాణీకుల కష్టాలను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**- ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరుచేసి బీటీరోడ్డు వేయాలి..: వెల్ది ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు**



ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రఘునాథపల్లి -వెల్ది మధ్య ఉన్న రహదారికి నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేయాలి.

జనగామ వార్త



# సోషల్ మీడియాలో కాంగ్రెస్ మండల కమిటీల హల్‌చల్..!

## - అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు




**బచ్చన్నపేట, మే 9 ప్రభాతవార్త :**

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీల జాబితాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో ఆ జాబితాల్లో ఎలాంటి వాస్తవంలేదని జనగామ డీసీసీ ఉపాధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి స్పష్టం చేశారు. జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వాంతి లక్ష్మీనారాయణ ఆదేశాలమేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పట్టణ, మండల కమిటీల నియామకాలపై స్థానిక నాయకులు, కార్యకర్తలతో చర్చించిన అనంతరం మాత్రమే అధికారికంగా కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న కమిటీ పత్రాలు అధికారికంగా కావని, వాటిని పార్టీ శ్రేణులు నమ్మవద్దని సూచించారు. త్వరలో పూర్తి స్థాయి కమిటీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. పార్టీబలోపేతం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని, పదవుల విషయంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని నూకల బాల్‌రెడ్డి తెలిపారు. అయితే సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న కమిటీలతో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో పడినట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటనకోసం పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# వైభవంగా బొడ్రాయి పునః ప్రతిష్ఠ మహోత్సవం

**తరిగొప్పుల, మే 9 ప్రభాతవార్త :**



అంకుశాపురం, బంజేరుపల్లి గ్రామాల్లో జరుగుతున్న బొడ్రాయి (నాభిశిల) పునః ప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బైకని రమబాలరాజ్ ఆధ్వర్యంలో 15మంది వేదపండితులతో ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛరణల మధ్య బొడ్రాయి పునఃప్రతిష్ఠ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు.



అనంతరం పూర్ణాహుతి హోమం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. గ్రామసర్పంచ్ మాట్లాడుతూ బొడ్రాయిని గ్రామ రక్షణ దేవతగా, మహాలక్ష్మీ అంశగా భావిస్తూ, గ్రామానికి ఎలాంటి అరిష్టాలు, వ్యాధులు సోకకుండా, పాడిపంటలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు, ప్రజల సహకారంతో ఈ ప్రతిష్ఠాపన, గ్రామదేవతల పూజలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగపూరి కిషన్,వార్డు మెంబర్స్, భక్తులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాను బియన్‌రెడ్డి జిల్లాగా మార్చాలి

నర్సంపేట, మే 9, ప్రభాతవార్త

భూమి భుక్తి విముక్తికై నైజాం రజాకారుల వ్యతిరేకంగా పోరాడిన వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని కోరారు. శనివారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి 18వ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల ఆకృత్యాల క్రింద పీడించబడుతున్న తెలంగాణ ప్రజలకు అండగా నిలబడి చైతన్యాన్ని నింపి ఆంధ్ర మహాసభ పేరుతో ఎర్ర జెండా చేత పట్టి



గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్దికాయల ఓంకార్ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి రావి నారాయణరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు నల్ల నరసింహులు లాంటి వీరుల చరిత్రను ముందు తరాలకు అందించే విధంగా పాఠ్యపుస్తకలలో పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి సంపాదనే ధ్యేయంగా ప్రజా సమస్యలను విస్మరించిన పాలక పార్టీలకు నాయకులకు కనువిప్పు కలిగించే విధంగా ఆదర్శ త్యాగధనుల చరిత్ర తెలుసుకోవడం ఎంతో అవసరం అన్నారు. దోపిడీ పీడనలకు విముక్తి కలిగించాలంటే ఎంతో విలువలతో కూడిన ఎర్ర జెండా పట్టిన కార్యకర్తలకు సాధ్యమవుతుందని ఇది చరిత్ర చెప్పిన సాధ్యమని ఆ దిశలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యకర్తలు ఆటంకాలను అధిగమించి పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గుర్తుగా సూర్యాపేట జిల్లాను బిఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే ట్యాంకుబండు పై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు వంగల రాగసుధ జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లకు బదులు

## -బయోడిగ్రేడబుల్ ఆరోగ్య కవర్లు ఏర్పాట్లు

నర్సంపేట, మే 9, ప్రభాతవార్త

ప్రజా ఆరోగ్య రక్షణ లో భాగంగా శనివారం ఉదయం ప్రీతి టిఫిన్ సెంటర్ లో ప్రజలకు హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లకు బదులు బయోడిగ్రేడబుల్ కవర్లను హోటల్ యజమాని ప్రవీణ్ కు మున్సిపల్ చైర్ పర్సన్ అందించారు. అనంతరం చైర్పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ మాట్లాడుతూ, ఇలాంటి బయోడిగ్రెడబుల్ కవర్లలో అధిక వేడి కలిగి నటీ, సాంబార్, ఇతర వేడిఆహార పదార్థాలు భుజించచవచ్చున్నారు. వీటి వాడకం వల్ల క్యాన్సర్ వ్యాధులు రావన్నారు. ఈ బయో ఆరోగ్యకవర్లను ఏఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ మాట్లాడుతూ, భూమి లో కలిసిపోయే ఈ బయో ఆరోగ్యకవర్ వాడకం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవన్నారు.. ఎఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజలసహకారంతో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి బయో ఆరోగ్యకవర్ లను వాడుతూ ప్రజా



ఆరోగ్యాన్ని రక్షించడానికి మున్సిపల్ శాఖా తో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుంటాయాని అన్నారు. బయో ఆరోగ్యకవర్లు కావలసిన వారు ఈ నంబర్ లను 9985040978 9848731408 సంప్రదించండి కార్యక్రమం లో కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ నవీన్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, ధోనాల రవి, హోటల్ యజమానులు నవీన్, కిరణ్, ప్రవీణ్ మున్సిపల్ సిబ్బంది, వచ్చి నకస్టమర్లు పాల్గొన్నారు.

# 25వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

నర్సంపేట, మే 9, ప్రభాతవార్త

పట్టణంలోని 25వ వార్డు ఎమ్మెల్యే కార్యాంపు కార్యాలయం ఏరియాలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ శనివారం పర్యటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ద్వారకపేట రోడ్డు ఏరియాలోని ప్రవేట్ హాస్టల్స్, ప్రైవేట్ హాస్పిటల్స్, వ్యాపార వాణిజ్య దుకాణాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్రైవేట్ హాస్టల్ యజమానులు, హాస్పటల్ శానిటైజేషన్ సిబ్బంది చెత్తాచెదారాన్ని రోడ్ల మీద డ్రైనేజ్ కాలువలో వేయకూడదని తెలిపారు. తమ వద్దే చెత్తను పోగు చేసుకొని మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలకు అందించాలి కోరారు. హాస్పిటల్స్ నుంచి వచ్చే బయో మెడికల్ వేస్ట్, హాస్టల్స్ నుండి వచ్చే ఘన వ్యర్థాలు రోడ్ల మీద



వేయడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను సేహరించాలని పారిశుద్ధం పట్ల నిర్లక్ష్యం వ్యవహరించకూడదని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అనంతరం వాటర్ పైప్లైన్ లీకేజీ పనులను పరిశీలించి వెంటనే మరమ్మతులను పూర్తి చేసి నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ గోపగాని ప్రభాకర్, వార్డు వాటర్ లైన్ ఇంచార్జ నాతి రాజు, వార్డు యూత్ నాయకులు నల్గొండ వంశీ, స్వామిశెట్టి ప్రభాకర్, స్వామిశెట్టి శేఖర్, ముద్రబోయిన రాజు, మాదాసి వెంకన్న, చీకటి విజయ్, రాజీర్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖానాపురం, మే 9, ప్రభాతవార్త

మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన వాంకుడోతు వెంకటేష్ ట్రాక్టర్ ప్రమాదంలో అకాల మృతిచెందగా ఖానాపురం నేతాజీ గురుకులంలో 2004-05 పూర్వ విద్యార్థులు అండగా నిలబడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మిత్రుడు వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటామని ఏం సహాయం కావాలన్నా సోదరులుగా తోడుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్ అడ్వకేట్ కందికట్ల



వీరేష్ మిత్రులు బానోతు సురేష్, కామిశెట్టి గాంధీ, వీరమల్ల శ్రీనివాస్, మైల ఏకాంబరం, కందుల రమేష్, నల్లగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత నేత్ర వైద్య శిబిరం



నర్సంపేట, మే 9, ప్రభాతవార్త

మార్కండేయ కాలనీలో శరత్ మాక్స్ విజన్ ఆధ్వర్యంలో ఆప్తమాలజిస్ట్ మమతచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ మమత మాట్లాడుతూ చాలావరకు వయసు పైబడిన వారు కంటికి సంబంధించిన క్యాట్రాక్ట్, టెరీజియం, చూపు మందగించుట, రెటీనా వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. పేదవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ఎర్ర పల్లవి, మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, సలహాదారులు జడల శ్రీనివాస్ పెండెం రాజేశ్వరితో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓంకార్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త

అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) నల్లబెల్లి మండలకార్యదర్శి దామ సాంబయ్య అన్నారు. శనివారం నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వరనయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఓంకార్ 1972 నుంచి 1994 వరకు వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి చట్ట సభలను పోరాట వేదికగా మలుచుకున్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో, ప్రజల హక్కుల కోసం అసెంబ్లీలో గర్జించిన అసెంబ్లీ టైగర్ ఆయన. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించిన మహానేత ఓంకార్ అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం, ఎర్ర జెండా పట్టి నడిచిన ఆ మహనీయుడి శతజయంతి సభను వరంగల్ జిల్లా ప్రజలంతా జయప్రదం చేయాలన్నారు. శతజయంతి ముగింపు సభకు నల్లబెల్లి మండలం నుండి వేలాదిమంది రైతులు, హమాలీలు, కూలీలు, మహిళలు తరలివెళ్లి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మార్తా సుధ, కనకం కోర్నల్, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రామానంద్

నర్సంపేట, మే 9, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్ తల్లి మేడబోయిన సౌందర్య అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతి దేహానికి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పూలమాలవేసి ఘన నివాళులర్పిచారు. ఈ పరామర్శలో జిల్లా జనరల్ సెక్రెటరీ మున్సిపల్ కౌన్సిలర్స్ బత్తిని రాజేందర్, మాదాసి రవి, పొన్నాల మనీషా ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటూరి రవి, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, బాబా, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అప్పల శ్రీకాంత్, మెర్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకోవాలి

**ఉపాధి హామీ కూలీలకు 307 రూపాయలు పడేవిధంగా చూడాలి**

**రైతు వారోత్సవాల్లో ఎమ్మెల్యే గండ్ర**



గణపురం, మే 9, ప్రభాత వార్త

గణపురం చెరువుల్లో కుంటల్లో ప్రతి చుక్క నీటిని వృధా కాకుండా రైతులకు ఉపయోగపడేలా అధికారులు చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. కోరారు. శనివారం మండల కేంద్రంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధిలో నీటి వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి చుక్క నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటూ రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని సూచించారు. ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి, కాలువల సంరక్షణ, నీటి పంపిణీ సమర్థవంతంగా జరిగితేనే రైతుల ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు. రైతు సంక్షేమే ప్రభుత్వ ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. చెరువుల్లో కుంటల్లో ఉపాధి హామీ కింద పూటికతీత పనులు చేపట్టాలన్నారు. దీంతో నీరు నిల్వ ఉంటుందన్నారు. ఉపాధి హామీ పనులు కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు ప్రతిరోజు వేతనం 307 రూపాయలు చెల్లించాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్. ఎస్ ఈ మోహన్. సొసైటీ చైర్మన్!! కన్నెబోయిన కుమార్ యాదవ్. ఎంపీడీవో ఎల్ భాస్కర్. ఐ బి డిఈ వరుణ్. ఎ ఈ.మహేందర్. శ్రీనివాస్. ఉప సర్పంచ్ కృష్ణ. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్. దుద్యాల దేవేందర్రావు . ఏపీవో రాజు. టీ ఏ సంపత్. పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గణపురం సొసైటీ చైర్మన్ గా కుమార్ యాదవ్

గణపురం, మే 9, ప్రభాత వార్త



గణపురం మండల కేంద్రంలోని సింగిల్ విండో (పీఏసీఎస్) చైర్మన్‌గా మరోసారి కన్నెబోయిన కుమార్ యాదవ్, శనివారం బాధ్యతలు చేపట్టారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు. అనంతరం అప్పయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అప్పయ్యపల్లె గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్ ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెద్దు ప్రభాకర్ రెడ్డి మార్నేని ఉపేందర్ రావు కొడాలి రవి దోమల రవీందర్ కొత్తగట్టు రమేష్ వార్డు సభ్యులు దేవేందర్ రైతులు ఎల్లబోయిన భద్ర!!య్య సాంబయ్య పాల్గొన్నారు.

## జన గ్రహ మహాసభను జయప్రదం చేయండి

**బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్**

భూపాలపల్లి టౌన్, మే 09, ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి గెలిచిన తరువాత తెలంగాణకు మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా నేడు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన భారత ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు భూపాలపల్లి జిల్లా ప్రజలు,పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ సభకు వస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ వైపు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ బహిరంగ సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామల నుంచి బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# గారేపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**రైతులకు అవగాహన కల్పించిన పశు వైద్య సిబ్బంది**

**వేసవిలో పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కాటారం పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్**



కాటారం, మే 9, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గారేపల్లి గొల్లవాడలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక మరియు పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో భాగంగా పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. గర్భస్థ సమస్యలతో బాధపడుతున్న పశువులకు ప్రత్యేక చికిత్స అందించారు. అనంతరం నిర్వహించిన మేలు జాతి దూడల ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రైతులకు దూడల పోషణ, ముర్రుపాలు తాగించడం ప్రాధాన్యత, నట్టల నివారణ మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఇవి అధిక పాలిచ్చే పశువులుగా ఎదగాలంటే ఆడ దూడలపై ప్రత్యేక సంరక్షణ తీసుకోవాలని వైద్యులు సూచించారు. పశుగ్రాస విత్తనాల పంపిణీ:రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తూ.. వాటిని విత్తే విధానం, నీటి యాజమాన్యం, కోత దశల గురించి వివరించారు. పశువులకు పౌష్టిక ఆహారం అందించడం ద్వారా పాల దిగుబడిని ఎలా పెంచుకోవచ్చో శాస్త్రీయంగా వివరించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున వేసవిలో పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ సూచించారు. పశువులకు చల్లని తాగునీరు, తగినంత గాలి ప్రసరణ ఉండే నీడ ప్రదేశాల్లో కట్టి ఉంచాలని, మండుటెండలో పశువులను మేతకు పంపడం లేదా రవాణా చేయడం చేయకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా గర్భిణీ పశువులు, పాలిచ్చే పశువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సదవలి, వార్డు సభ్యులు కొండపర్తి జ్యోతి రవి, పసుల మొగిలితో పాటు పశువైద్య సిబ్బంది రాజశేఖర్, కిషన్, సుల్తానా బేగం, గోపాలమిత్ర శ్రీనివాస్, పశుమిత్ర నజీమా, గ్రామంలోని పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు మిల్లర్లు సహకరించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, మే 9 ప్రభాతవార్త:

రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు కాటన్ మిల్లర్లు సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పర్యటనల అనంతరం ఎమ్మెల్యే చిట్యాల మీదుగా వెళుతున్నారు. మండల కేంద్రంలోని మృగన్ కాటన్ ఇండస్ట్రీ వద్ద వారిగా ట్రాక్టర్లు ఆగి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఇండస్ట్రీలోకి వెళ్లి పరిశీలించారు. కాటన్ కొనుగోళ్లు ముగిసినందున రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు రైతులకు అవకాశం ఇవ్వాలని మిల్లర్లను కోరారు. గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న అకాల వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా. మిల్లర్లు సహకరించాలని మృన్ కాటన్ ఇండస్ట్రీ యజమానితో చరవాణి ద్వారా కోరారు. ఎమ్మెల్యే తమ గోదును ప్రత్యక్షంగా వీక్షి ంచి , తమకు సహకరించిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, తదితరులు ఉన్నారు.



## నీలంపల్లి సింహగిరిలో వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర

**ఐదు రాష్ట్రాల భక్తులతో కిక్కిరిసిన సింహగిరి**



పలిమెల, మే 09, ప్రభాత వార్త :

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసిన పుణ్యక్షేత్రం నీలంపల్లి సింహగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఐదు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు.భక్తి శ్రద్ధలతో ప్రారంభం..... మే 8న శుక్రవారం జాతర ప్రారంభం కాగా, రాత్రంతా జాగారాలు, జానపద నృత్యాలు, సోన్నాయి మేళాలతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. గిరిజన, గ్రామీణ సంప్రదాయాలకు ప్రతిబింబంగా సాగిన ఈ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పుణ్యస్నానాలతో శనివారం శుభారంభం...... మే 9న శనివారం తెల్లవారుజామున 4:30 గంటలకు మంగళవాయిద్యాలు, సుప్రభాత సేవతో స్వామివారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గోదావరి నదీ తీరాన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి పవిత్రతను చాటుకున్నారు. అనంతరం స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు, శాంతికళ్యాణం నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి ఐదు రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర ముగింపు కార్యక్రమాలు కనులపండుగగా సాగాయి.ఐక్యతకు ప్రతీకగా జాతర...... ఈ జాతర కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా వివిధ రాష్ట్రాల సంస్కృతుల కలయికగా నిలిచింది. గోదావరి తీర ప్రాంత భక్తుల ఐక్యతకు, సామరస్యానికి ప్రతీకగా ఈ మహోత్సవం కొనసాగుతోంది. "కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి"గా భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ సింహగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు దూరప్రాంతాల నుంచి కూడా తరలివచ్చారు. భక్తుల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తుల సౌకర్యార్థం తాగునీరు వసతి వంటి సదుపాయాలను కమిటీసభ్యులు పకడ్బందీగా ఏర్పాటు చేశారు.ప్రకృతి ఒడిలో వెలసిన నీలంపల్లి సింహగిరి క్షేత్రం ఈ జాతరతో మరోసారి భక్తి క్షేత్రంగా వెలుగొందింది. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, పాడిపంటలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు.

## జామా మసీదు సెంటర్‌లో నిఘానేత్రాల ఏర్పాటు

గార్ల,మే9,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని జామా మసీదు సెంటర్‌లో నిఘా నేత్రాలను శనివారం ఏర్పాటు చేసినట్లు మసీద్ యూత్‌కమిటీ అధ్యక్షులు షేక్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సై సాయికుమార్ సూచనల మేరకు మహ్మద్ షఫీయుద్దీన్ అండ్ సన్స్ దాత సహకారంతో నిఘా నేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రోడ్లపై అపరిచితుల సమాచారం, దొంగతనాలు, దొంగలను గుర్తించి పట్టుకోవడానికి నిఘా నేత్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. సమాజా అభివృద్ధికి యువత సహకారం ఎంతగానో అవసరమని యువత మంచి కార్యక్రమాలు చేయడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షఫియుద్దీన్, అహ్మద్, సభ్యులు యాకుబ్, రజాలి, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాసమల్ల సోమయ్య దశదిన కర్మకు హాజరైన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు

బయ్యారం,మే9,ప్రభాతవార్త:



బయ్యారం మండలం ఇర్సులాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సంకపల్లి సుమన్ రెడ్డి శనివారం పరామర్శించారు. సోమయ్య ఏప్రిల్ 30న అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాయిని ఇంద్రారెడ్డి, తిరుమల చంద్రారెడ్డి, పగడాల శ్రీనివాస్, రాసమళ్ల అనిల్‌యాదవ్, తొట్టి హరీష్‌యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలకృష్ణ గోఖలే జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన పెద్దినేని

బయ్యారం,ప్రభాత వార్త,మే 9.



బయ్యారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరావు స్వాతంత్ర్య సమర యోధుడు గోపాలకృష్ణ గోఖలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించా రు. ఈ సందర్బంగా పెద్ది నేని మాట్లాడు తూగొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు గోపాల కృష్ణ గోఖలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించినట్లు తెలిపారు. దేశ సేవలో ఆయన అంకితభావంతో గడిపిన జీవితం దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందన్నారు. భారత స్వయం పరిపాలన, సామాజిక సంస్కరణల కోసం అవిశ్రాంతంగా ప్రచారం చేసిన గోపాలకృష్ణ గోఖలే జయంతి సందర్బంగా వారిని స్మరించుకుంటున్నామన్నారు.

## పాము కాటుకు గురైన మహిళకు సకాలంలో చికిత్స

మరిపెడ, మే 9;(ప్రభాత వార్త);



మరిపెడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన చిర్ర రచన (24) అనే యువతి శనివారం పాము కాటుకు గురయ్యారు. తన నివాస పరిసరాల్లో పని చేసుకుంటుండగా పాము కరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆమెను మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి బాధితురాలిని వెంటనే పరీక్షి ంచి, అత్యవసరంగా యాంటీ స్నేక్ వీనమ్ (తిళీజు) ఇంజెక్షన్ అందించి ప్రాథమిక చికిత్స చేశారు. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం మరియు వైద్య పర్యవేక్షణ కోసం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా విషసర్పాలు బయటకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాము కాటుకు గురైన వెంటనే భయపడకుండా, నాటు వైద్యం వైపు వెళ్లకుండా నేరుగా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి సకాలంలో వైద్య సహాయం పొందాలని కోరారు.

## అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ'

గీసుగొండ మే 9 ప్రభాత వార్త.

గీసుగొండ మండలంలోని కొమ్మల అంగడిలో ఈ శీతల మజ్జిగ పంపిణీ అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలోజరిగింది. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న ఈ సమయంలో, రైతులు, పశువుల వ్యాపారులు, ప్రయాణికులకు చల్లని ఉపశమనం కల్పించే ఉద్దేశ్యంతో 'దాహ నివారణ సేవ' కార్యక్రమం కొమ్మాల అంగడి ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది. నాయకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది. దాదాపు 2,500 మందికి పైగా రైతులు, పశువుల వ్యాపారులు, ప్రయాణికులకు ఉచితంగా శీతల మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది... వేసవికాలం అయిపోయే వరకు ప్రతి శనివారం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం అంగడిలో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారాప్రజలకు సేవ చేయాలనే వారి తపన స్పష్టమైంది... కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, దశ్రుతండ సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, సూర్య తండా సర్పంచ్ బాణోతు రాఘవేంద్ర, టీం ఏ బి ఆర్ మచ్చాపూర్ కంటెస్టెడ్ సర్పంచ్ వేల్పుల మమతా సురేష్, మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేలోతు స్వామి, నాయకులు మాదాసి రాంబాబు, తుప్పరి వికాస్, దౌడు సునీల్, బోయ అశోక్, తుప్పరి క్రాంతి, ఓదెల సురేష్, కందికొండా రాజు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రతి ఒక్కరు స్వీయగణన వివరాలు నమోదు చేసుకోవాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్

మహబూబాబాద్ టౌన్,మే9,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరు పాల్గొని బాధ్యతాయుతంగా వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు స్వీయజనగణన మారథన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఏప్రిల్ 26నుండి మే 10వరకు స్వీయ గణన ప్రారంభించి నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మే 11నుండి జూన్ 9వరకు ఇండ్ల గణన, ఇండ్ల సందర్శన జనగణన సిబ్బంది హాజరుకానున్నారని ఈ కార్యక్రమంలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. దేశా అభివృద్ధికి ప్రతి ఒక్కరు జనగణన కార్యక్రమంలో పాల్గొని వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, సెన్సెస్ సిబ్బంది వినయ్, ఉద్యోగులు అశోక్, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు తప్పని తిప్పలు

బయ్యారం,మే9,ప్రభాతవార్త:

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్‌నాయక్ శనివారం గట్టు ముసలమ్మ దేవస్థానం పరిసర ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధిహామి కూలీలను కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ ఇబ్బందులను సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. బయ్యారం నుండి ఉపాధి పనికోసం 8కిలోమీటర్లు రావడం ఇబ్బందిగా ఉందని ఈ దూర ప్రయాణం చార్జీలకే సరిపోతుందని పనిచేసే ప్రాంతంలో త్రాగునీరు ఇవ్వడం లేదని అనారోగ్యం పాలైతే విశ్రాంతి తీసుకోవడానికి టెంటు ఏర్పాటు చేయలేదని ఎవరికైనా వడదెబ్బ తగిలనా అనుకోని ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం లేదని రోజు నాలుగు గంటలు పనిచేస్తేనే హాజరు పడుతుందన్నారు. వేసవి కాలం కావడంతో ఎండ వేడిమికి కూలీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉపాధి హామి పనులు నాలుగు గంటలు కాకుండా మూడు గంటలకు కుదించాలని, రోజు వారి వేతనం 300పై చిలుకు పడాల్సి ఉండగా 200రూపాయలు వేస్తూ ట్రావెల్ కింద ఇవ్వాల్సిన డబ్బులు కలిపి కొట్టడం లేదని సంబందిత అధికారుల దృష్టికి తీసుకపోయి మాకు న్యాయం చేయాలని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్ స్పందిస్తూ మీ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తామని కూలీలకు హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంట జిల్లా కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వర రావు, నందగిరి భద్రయ్య, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, తాటి జనార్ధన్, మహిళా కాంగ్రెస్ నాయకులు నందిపాటి భవాని, కాసం ఉప్పల్‌రెడ్డి, లీలావతి, ఉపాధిహామి కూలీలు మంజుల, వీరన్న, సంజీవ్, పద్మ, శ్రీనివాస్, రాము, విజయ, బేగం పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు రూ"600 రోజువారి కూలీ ఇవ్వాలి

నెల్లికుదురు మే 9 ప్రభాతవార్త :



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజువారి వేతనం రూ" 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎండి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండలంలోని మునిగలవేడు గ్రామంలో పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపల్లి సైదులు తో కలిసి కూలీలతో మాట్లాడారు కొలతలతో సంబంధం లేకుండా కూలీల దినసరి కూలి పెంచాలని గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వ పై వామపక్షాలు పోరాటం చేసి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని బిబి రాంజీ పేరుతో మార్పు చేయడం పట్ల ఈ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో కేంద్రం ఉన్నట్లు అవగతమవుతుందన్నారు చట్టాన్ని ఎత్తివేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు పని ప్రదేశంలో కూలీలకు టెంట్లు, త్రాగునీరు, మెడికల్ కిట్లు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారి వెంట గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఉన్నారు

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నెల్లికుదురు మే 9 ప్రభాతవార్త :



మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు శనివారం గ్రామంలోని ముఖ్య కూడళ్లలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించారు అనంతరం మాట్లాడారు కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో ఆకతాయిల ఆట కట్టించవచ్చని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నివారించవచ్చని అన్నారు అదేవిధంగా కెమెరాలు చిన్నపిల్లల,యువతుల,మహిళల, భద్రతకు భరోసాగా ఉంటాయని ఏదైనా నేరాలు జరిగినట్లయితే అందుకు బాధ్యులైన వారిని గుర్తించడానికి పోలీసులకు మార్గం సులువు అవుతుందన్నారు గ్రామాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తుల సహకారంతో రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు దీనికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరశురాములు, నాయకులు జెల్ల సోమయ్య, కారం ప్రశాంత్, తాళ్ల రాంరెడ్డి, బొల్లు అశోక్, బొమ్మెన బోయిన వీరన్న, పిడుగు యాదగిరి, గుగులోతు సర్వన్, ఏర్పుల రాములు, బెజ్జం రవి, అసోద ప్రవీణ్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు

## మంగ్యా నాయక్ కు పరామర్శల వెల్లువ

నెల్లికుదురు మే 9 ప్రభాతవార్త :



అనారోగ్య కారణాల వల్ల హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ తండ్రి మంగ్యా నాయక్ కు పరామర్శలు వెలువెత్తుతున్నాయి గడిచిన మూడు రోజులుగా ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు వరుసగా హైదరాబాద్ వెళ్లి ఆయనను పరామర్శిస్తున్నారు అందులో భాగంగా శనివారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు పరామర్శించిన వారిలో సర్పంచులు పులి వెంకన్న, అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, నాయకులు ఆకుతోట సతీష్, గుగులోతు బాలాజీ నాయక్, అమ్ము, యాకాంతం, ప్రశాంత్, నాగరాజు, రామ్ సింగ్, ఆనంద్, మధు, వీరన్న, వాసు, శ్రీనివాస్, భాస్కర్, జగదీష్ తదితరులు ఉన్నారు

## ఉత్సాహంగా కొనసాగుతున్న వేసవి ప్రత్యేక శిక్షణా శిబిరం

ఇనుగుర్తి, మే 9, ప్రభాతవార్త:



ఇనుగుర్తి మండలంలోని స్థానిక జెడ్పీ హైస్కూల్ లో , వందేమాతరం ఫౌండేషన్, ఎన్ఎఫ్ హెచ్ సీ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిక్షణా శిబిరంలో 35 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలంటీర్లు కొంతం స్వప్న, కుంచాల నిర్మల విద్యార్థులకు చదవడం, రాయడంలో మెలకువలు నేర్పించి, క్విజ్, డ్రాయింగ్, క్రీడలపై అవగాహన కల్పించారు. శిబిరానికి హాజరైన చిన్నారులకు ఇనుగుర్తి పీహెచ్‌సీ ఏఎన్ఎం పొన్నం కవిత రాగి జావను అల్పాహారంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీఈడీసీ బాధ్యులు దార్ల రాంమూర్తి, సభ్యులు గుజ్జునూరి బాబూరావు, విద్యాపురం నాగేశ్వరరావు, కోమటిపల్లి మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, బేతమల్ల చంద్రయ్య, బూర రజినీకాంత్, ఏఎన్ఎం అల్లిక, ఆశా కార్యకర్తలు శ్రీలత, రాధ పాల్గొన్నారు. అల్పాహారం అందించిన పొన్నం కవితను నిర్వాహకులు అభినందించారు.

## వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు మే 9 ప్రభాతవార్త :

ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఈనెల 11 నుండి 25 వరకు 15 రోజులపాటు నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఉపేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు 6 తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, క్లాసికల్ డాన్స్, యోగ హెల్త్ ప్రాక్టీస్, ఫన్ లర్నింగ్ ఆక్టివిటీస్ నేర్పించడం జరుగుతుందని ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ క్లాసులు ఉంటాయని కేవలం 100 మందికి అవకాశం ఉంటుందని తెలిపారు వీరికి ఉచిత స్నాక్స్ రిఫ్రెష్మెంట్ ఇవ్వటం జరుగుతుందన్నారు

## వాలీబాల్ క్రీడకు పూర్వ వైభవం తెస్తాం: కోచ్ కిరణ్, పీడీ ప్రణయ్

**ఇనుగుర్తిలో ఉత్సాహంగా సాగుతున్న వాలీబాల్ సమ్మర్ క్యాంప్**

ఇనుగుర్తి, మే 9, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న వాలీబాల్ సమ్మర్ క్యాంప్ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ వేసవి శిక్షణా శిబిరానికి విశేష స్పందన లభిస్తుండగా, అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరికి ప్రధాన కోచ్ కూటికంటి కిరణ్ కుమార్ వాలీబాల్ ఆటలోని పలు నైపుణ్యాలు, క్రీడా మెలకువలు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా కోచ్ కూటికంటి కిరణ్, పీడీ ప్రణయ్ మాట్లాడుతూ.. ఇనుగుర్తిలో వాలీబాల్ క్రీడకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్ కోచ్‌లు సట్ల బిక్షపతి, కన్న సాంబయ్యలతో పాటు భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్న వెంకటనారాయణ సలహాలు, సూచనలతో ఈ క్యాంప్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు వారు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామన్నారు. గ్రామంలోని 16 సంవత్సరాల లోపు ఆసక్తి ఉన్న బాలబాలికలు అందరూ ఈ వాలీబాల్ సమ్మర్ క్యాంప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడల్లో రాణించాలని నిర్వాహకులు కోరారు.



# తొర్రూరు వార్త

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయ దుకాణాలు, టిఫిన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని రూ.10వేల 200 జరిమానాలు విధించడంతో పాటూ బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్డబ్ల్యూఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జవాన్లు విష్ణు వర్ధన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడివద్ద పనిచేయని బోరు ఇబ్బందులు పడుతున్న భక్తులు



మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కొండాపూర్, రంగాపూర్ సరిహద్దులో కొంగు బంగారంగా కొలిచే దుర్గమ్మ గుడివద్ద బోరింగ్ పనిచేయకపోవడంతో గత 20 రోజులుగా భక్తులు ఇబ్బంది పడుతున్నారు . మొక్కులు చెల్లించుకొనే భక్తులకు నీటి సౌకర్యం లేకపోవడం, వేసవి సెలవులు రావడంతో కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకునే వారికి అసౌకర్యంగా మారింది. ముందే మండు వేసవి కావడం తో కనీసం మొక్కులు చెల్లించు కునేదెందుకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలుగకుండా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రిపేరు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

## తుడుం దెబ్బ ఐక్యత సభను జయప్రదం చేయండి

**కొత్తగూడ మే 09 ప్రభాతవార్త**

జల్ జంగల్ జమీన్ మన ఊళ్లో మా రాజు కోసం బ్రిటీష్ వారికి నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేకమంది ఆదివాసి పోరాట వీరులు కృష్ణ భీం బిర్స ముండా రాంజీ గోండ్ సోయం గంగులు గంటం దొర, మల్లు దొర, సమ్మక్క సారలమ్మ రాణి దుర్గావతి లాంటి అనేకమంది ఆదివాసి పోరాట వీరులు వీర మరణం చెందిన తర్వాతనే ఆదివాసిల రక్షణ,భూముల రక్షణ కోసం,అనేక రకాల చట్టాలు తీసుకు రావడం జరిగింది. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత 1950 జనవరి 26న రాజ్యాంగ్గం ఏర్పాటు చేసేటప్పుడు షెడ్యూల్ తెగలుగా గుర్తించడం,షెడ్యూల్ తెగల కోసం భారత రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్ ఏర్పాటు చేసి ప్రత్యేకమైన భూముల రక్షణ కోసం గిరిజనేతరుల వలసలు అరికట్టడానికి 1/59,1/63,1/70,లిగిళి ( భూ బదలాయింపు నిషేధ చట్టం) వడ్డీ వ్యాపారం నిషేధ చట్టం 1960 పేసా 1996, అటవీ హక్కుల గుర్తింపు చట్టం2006 చట్టాలను తీసుకువచ్చింది.విద్యా ఉద్యోగం రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేకమైన అధికారాలను తీసుకువచ్చింది ఆదివాసులు కేటాయించిన హక్కులు, చట్టాలను పాలక ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, విద్యార్థులు, సానుభూతిపరులు తెలంగాణలోని మేధావులు కలిసి సమావేశమై అందరి యొక్క ఆలోచన మెరుగు 1996 ఆగస్టు 06 వ తేదీన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ గ పేరు పెట్టారు.దీనికి అనుబంధ సంఘాలుగా ఉద్యోగ, విద్యార్థి, మహిళా, కార్మిక రైతు సంఘాలు ఏర్పాటు చేయాలని గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని బైలా నియమ నిబంధన ఏర్పాటు చేశారు.కొన్ని ప్రధాన డిమాండ్స్ తయారు చేయడం, ఏజెన్సీ ప్రాంతంలోని 30 ఆదిమ తెగలను కలుపుకొని ఉద్యమించాలని బైలాలో చేర్చారు. తుడుం దెబ్బ మొదటి అధ్యక్షుడుగా దబ్బా గట్ల నర్సింగ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదిలాబాదు నుండి శ్రీకాకుళం వరకు తుడుం దెబ్బ సంఘం విస్తరించింది. దబ్బా గట్ల



నర్సింగ రావు తర్వాత జవ్వాజి లక్ష్మీనారాయణ తన భుజ స్కందాలపై వేసుకొని తుడుందెబ్బ మలిదశ ఉద్యమాన్ని నిర్మాణాలను స్థాపించడంలో ప్రధాన భూమిక పోషించాడు.ఈ సందర్భంగా వట్టం నారాయణ శిడం శంభు, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, వట్టం ఉపేందర్ గోడం గణేష్ లాంటి ఆదివాసి ఉద్యమకారుల ఉద్యమాన్ని కొనసాగించారు.శత్రువులకి తల వంచకుండా తుడుం దెబ్బ ప్రధాన నాయకత్వం వెనుకంజ వేయలేదు.5వ షెడ్యూల్లో ఉన్న ప్రత్యేక ఏజెన్సీ చట్టాలైన 1/59,1/63,1/70, ఎల్ టి ఆర్ లి ( భూ బదలాయింపు నిషేధ చట్టం) వడ్డీ వ్యాపార నిషేధ చట్టం 1960, పేసా చట్టం 1996, అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 చట్టాల్ని పటిష్టంగా అమలు చేయాలని 5 వ షెడ్యూల్ ప్రాంతాన్ని రక్షించాలని డిమాండ్ తో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తుడుందెబ్బ సంఘాలన్నీ ఐక్యతతో మే17 తారీఖున హనుమకొండలో జరిగే తుడుందెబ్బ ఐక్యత సభ ని విజయవంతం చేయాలని ఆదివాసి ఉద్యమ నాయకులు, ప్రజలు, మేధావులు, విద్యార్థులు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాటం సమితి తుడుం దెబ్బ పిలుపునిస్తోంది.కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు మల్లెల రాము తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తగూడెం మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల రాము, సారయ్య, నాయకులు కంగాల నాగేశ్వర్ రావు, సిద్దబోయిన భద్రయ్య, సిద్దబోయిన కిషోర్, గుమ్మడి సమ్మయ్య, వాసం సురేష్, ఈక నగేష్, ఏంపల్లి నర్సయ్య, మల్లెల రమేష్,గట్టి రాజేష్, సిద్దబోయిన సమ్మయ్య, గట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు అండగా కొత్తగూడ ఇండియన్ బ్యాంక్

**కొత్తగూడ మే 09 ప్రభాతవార్త :**



కొత్తగూడ ఇండియన్ బ్యాంక్ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ లఖపతి దీది పథకంలో భాగంగా 20 మంది మహిళలకు ఆర్థిక సాయం అందించి వారిని లఖపతి దీదిలుగా తీర్చిదిద్దింది. అంతేకాకుండా, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న సుమారు 200 మంది గ్రూపు మహిళలకు, ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున బ్యాంక్ ముందస్తుగా ఆర్థిక సాయం అందజేసింది. గ్రూపులో క్రమం తప్పకుండా పొదుపు చేసే మహిళలకు లక్ పతి దీది ఈ అవకాశం కల్పిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ భూక్య నరేష్ తెలిపారు.

## అదుపుతప్పి కారు బోల్తా ఒక్కరి గాయాలు

**కొత్తగూడ మే 09 ప్రభాత వార్త :**

మండలం గువ్వలబోడు సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. మండలంలోని తాటివారి వేంపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం కారులో నర్సంపేట ఆసుపత్రికి బయలుదేరారు. గువ్వలబోడు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఒక టాటా ఏస్ వాహనాన్ని తప్పించబోయి, డ్రైవర్ అదుపు కోల్పోవడంతో కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లి చెట్టుకు ఢీ కొట్టి బోల్తా పడింది. ఆ సమయంలో కారులో ఐదుగురు ప్రయాణిస్తుండగా, అదృష్టవశాత్తూ అందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి కారులో ఉన్న వారిని బయటకు తీశారు.108 కు సమాచారం అందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు

## క్షతగాత్రుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**గూడూరు, మే 9, ప్రభాతవార్త**



గూడూరు పట్టణంలోని చంద్రుగూడం ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి పోదిల వెంకటయ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను డీసీసీ మాజీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ పరామర్శించారు. మండలంలోని మచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై వెంకటయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్న సంఘటనలో ఆయన గాయపడగా వెంటనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకుని స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లిన కొమ్మాలు నాయక్ అక్కడ ప్రథమ చికిత్స పొందుతున్న వెంకటయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని శివాలయం వీధిలో ఓ లబ్ధిదారు నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశ కార్యక్రమం చేపట్టగా కొమ్మాలునాయక్ రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, రసూల్, యాకయ్య, రాములు, సునీల్, శ్రీను, రాజేష్, షాజహాన్, వెంకన్న పాల్గొన్నారు.

## జనగణన వేళ అప్రమత్తంగా ఉండాలి

**గూడూరు, మే 9, ప్రభాతవార్త**

ఈనెల 11 నుండి జాతీయ జనాభా గణన కార్యక్రమం ప్రారంభం కానున్నందున సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరుకు చెందిన ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ కోరారు. జనాభా లెక్కల కోసం ఎనుమరేటర్లు ఇంటింటికి తిరుగుతున్న వేళ ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలతో మోసాలకు తెరలేపే అవకాశం ఉందని అన్నారు. సైబర్ నేరగాళ్లు తాము కలెక్టర్ కార్యాలయం నుండి మాట్లాడుతున్నామని, జన గణన కోసం ఆధార్ నెంబర్లు ఓటీపీలు అడిగే అవకాశం ఉందని, మీ పేరు జన గణన లిస్ట్‌లో లేదు... ఈ లింక్ క్లిక్ చేసి అప్‌డేట్ చేయండి అని ఫేక్ లింకులు పంపే అవకాశం కూడా ఉందని అన్నారు. లేదా మీరు జన గణనలో పాల్గొనలేదని మీకు ఫైన్ పడిందని, వెంటనే ఈ నంబర్‌కు గూగుల్ పే లేదా ఫోన్ పే చేయండని బెదిరించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ వెబ్సైట్ లాగా ఉండే నకిలీ వెబ్‌సైట్ క్రియేట్ చేసి వ్యక్తిగత వివరాలు దొంగిలించే ప్రయత్నం చేస్తారన్నారు. నిజమైన జన గణన ఎన్యుమరేటర్ ఎప్పుడూ ఫోన్ చేయడని, ఇంటికే నేరుగా వచ్చి వివరాలు సేకరిస్తాడని తెలిపారు. ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ లాంటి వివరాలు అడగరని, ప్రతి గణకుడు ప్రభుత్వ ఐడి కార్డ్ ధరించి వస్తారని తెలిపారు. ప్రజలు జనగణన సమయంలో అప్రమత్తంగా ఉండి ఏమాత్రం అనుమానం అనిపించిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని గోపీనాథ్ కోరారు

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కర్ర.హరీష్ రెడ్డి

**కాజీపేట్ మండల్ మే9(ప్రభాతవార్త**



)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు,కర్ర.హరీష్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులైన,జన్ను.రాధా, క్రాంతి నూతన ఇందిరమ్మ ఇళ్లలో గృహ ప్రవేశం నిర్వహించగా,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ,పట్టణ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే, అన్నారు. గృహం అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, స్థిరత్వానికి ప్రతీక అని, అలాంటి స్వంతింటి కల నెరవేర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్,అధ్యక్షులు,గంగుల.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు,కర్ర.హరీష్ రెడ్డి, 45వ డివిజన్ అధ్యక్షులు సాధనాధం గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు మాతంగి.రవి, దాదబోయిన.రాజు యాదవ్,నక్కల యాదగిరి యాదవ్, నర్మెట.చిన్ని, నర్మెట.రాజు,దామెరూప్పల సాంబయ్య, ఆరూరి.సురేష్ , ఆరూరి.పరమేష్,నర్మెట దయాకర్,జన్ను.పాతిమా తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెడికల్ క్యాంపు ను ఉపయోగించుకోవాలి

**హసన్ పర్తి, మే 9, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకొని లబ్ది పొందాలని నిర్వాహకులు1989 1990 ఎస్ ఎస్ సి బ్యాచ్ వారు కోరారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రికి సంబంధించిన కార్డియాలజీ ( ఈసీజీ , 2 డీకో) సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని, అదేవిధంగా అగర్వాల్ వైద్యుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించబడతాయని వారు తెలిపారు. వీటితోపాటు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, బీపీ, షుగర్ వంటి వాటికి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించబడి కావలసిన మందులు ,వైద్య సలహాలు ఇవ్వబడునని తెలిపారు. ఆదివారం ఉదయం 8.30. నుంచి వైద్య శిబిరం మొదలవుతుందని నిర్వాహకులు 19891990 పదవ తరగతి బ్యాచ్ వారు తెలిపారు.

## హనుమాన్ స్వాములకు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న రాజారపు.స్వామి

**కాజీపేట్ మండల్ మే9(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం 44వ డివిజన్ నగరం బట్టుపల్లి లో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బాసాని.చంద్రశేఖర్ హనుమాన్ స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్,రాజారపు.స్వామి వారితో పాటు కడిపికొండ ఇందిరమ్మ కాలనీ గ్రామ అధ్యక్షులు,సిరివేరు.కరుణాకర్ మాదాసి.సునీల్,జన్ను.అజయ్, సుధాకర్, తదితరులు,పాల్గొన్నారు.స్వాములు అన్నదాత సుఖీభవ అని వారి కుటుంబానికి దీవెనలు అందించారు

## కేసముద్రం మున్సిపాలిటీ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ..గంట సంజీవ రెడ్డి అల్లం రమనాగేశ్వర్ రావు.

**కేసముద్రం మే 9 ప్రభాతవార్త...**

....కేసముద్రం మున్సి పాలిటీ పరిధిలో 1వ వార్డు లక్ష్మీ నగర్ కి చెందిన తుర్క రాధమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం వేడుకల్లో కేసంద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల కోసం అహర్నిశలు కష్టపడే పార్టీ అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమనాగేశ్వర్ రావు మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న,జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, కౌన్సిలరులు ధారావత్ కిషోర్, వీరేష్ యాదవ్,బండి సుజాత ప్రభాకర్,శ్రీరామ్ కిరణ్,వెంకన్న, స్థానికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న నీలం షమీ రావు ఐఏఎస్

**మే 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును శనివారం ఉదయం నీలం షమీ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రెటరీ, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన షమీ రావు కి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. షమీరావు వెంట అనిల్ కుమార్, డైరెక్టర్, టెక్స్టైల్స్ మరియు శశాంక్, ఎం.డి., టి.జి.ఐ.ఐ.సి



తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం ఇటీవలె నూతనంగా నియమించబడిన తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బస్వరాజు శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మమదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, మాజీ ధర్మకర్త అడ్లూరి శ్రీనాథ్ తదితరులున్నారు.

## స్వీయ జనగణన నమోదుకు నేడే లాస్ట్

**ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా**

**తమ వివరాలను నమోదు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి టౌన్, మే 09, ప్రభాతవార్త:**

2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ ఈ. సెన్సిస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు.జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు..

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-విద్యావారోత్సవాలను విజయవంతం చేయాలి**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తియ్యేలా చూడాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 11 నుండి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఆదేశాల మేరకు సంబందిత అంశాలపై పకడ్బందీగా ముందుకెళ్తామన్నారు. సెన్సెస్‌పై సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు గూగుల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని సంబందిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డివో ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, డిఈవో సత్యనారాయణమూర్తి, ఇంటర్మీడియెట్ అధికారి మధార్, ఈఈ అరుణ్‌కుమార్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, సిపిఓ శ్రీనివాసరావు, డిఎస్‌ఓ రమేష్, సివిల్ సప్లై డిఎం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మూల మలుపుల్లో ఆటంకాలెన్నో...!

**ఇదీ నా అడ్డా.. తోపుడు బండ్లోళ్ళ జులుం !!**

**బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి**

**( పరకాల ప్రభాతవార్త )**




అది పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్.నాలుగు ప్రధాన రహదారులకు కేంద్ర బిందువు. ఆ ప్రాంతంలో బస్ స్టేషన్ కూడా ఉంది. ఆ నాలుగు రహదారుల్లో మూడు ప్రధాన రహదారులను 100 ఫీట్ల రోడ్లు విస్తరించారు. అయినా వంద ఫీట్ల రోడ్డేమోగానీ అవి సింగల్ రోడ్డు కన్నా ఆక్రమణకు గురయ్యాయి. అడ్డగోలుగా తోపుడు బండ్లు ఆ మూడు ప్రధాన రహదారుల్లో తమ అడ్డాలంటూ లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్న వారి ముందు పెట్టుకుని ఇటు రహదారిని, అటు వ్యాపారులను పట్టిపీడిస్తున్నారు. ఇక్కడ అధికారులు ఉన్నా లేనట్లే అన్న చందంగా వేతనాలకే పరిమితం అయినారు. రహదారుల శాఖ, పురపాలక శాఖ, పోలీసు శాఖలు వేతనాలు తీసుకుంటున్నారంటే ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్లే లెక్క. పరకాల నియోజకవర్గ కేంద్రానికి నాలుగు జంక్షన్ లు మంజూరు కాగా, వాటిలో మూడు పూర్తి నిర్మాణం చేశారు. నాలుగవది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికల గ్రహణం వచ్చింది. ప్రభుత్వం మారింది. పరకాలకు దరిద్రంగా మారింది. దాంతో చౌరస్తా సెంటర్ వద్ద గల రహదారుల మూల మలుపులో ఆటంకాలెన్నో జనాలను ఇబ్బందులకు గురి చేస్తున్న నివారణ చర్యలు శూన్యం. పడమర వైపున హుజురాబాద్ రహదారి. సెంటర్ మూల ములుపు నుంచి రహదారి వెంట, తూర్పు వైపున రహదారిలో హన్మకొండ భూపాలపల్లి రోడ్డు ఇక్కడ కూడా ఆటంకాలెన్నో. దక్షి ణం వైపున అంబాల హన్మకొండ రహదారి ఇది కూడ మూల మలుపు నుంచి రహదారి వెంట అన్ని ఆటంకాలే. అంతా తోపుడు బండ్ల మయం. ఉత్తరం వైపున పట్టణ ప్రధాన సిఎస్ఐ రహదారి ఉంటుంది. ఇది ఆవారాగాళ్ళకు, వైట్ కాలర్ లకు, రౌడీ షీటర్ లకు అడ్డా. ఆ మూల మలుపు వద్ద ఉన్న హోటళ్ళు, షాపుల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి గంటల తరబడి వదిలేస్తారు. కొందరైతే ఇదీ నా అడ్డా అన్న తరహాలో దౌర్జన్యకరంగా నడిరోడ్డు మీదనే వాహనాలు నిలిపి బాతాఖానీ కొడుతుంటారు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయినా హారన్ మోత మ్రోగిస్తున్నా జాన్ తానై అన్న తరహాలో జులుం చెలాయిస్తారు. కాగా బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద మూల మలుపుల చెంత ట్రాఫిక్ పోలీస్ ఉంటే తప్ప రద్దీని నివారించలేరన్నది ఇక్కడ సాక్షాత్కరిస్తోందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అంబులెన్స్ వచ్చినా,స్కూల్ పిల్లల వాహనాలు వచ్చినా అడ్డుగా ఉన్న వాహనాలను మాత్రం తొలగించరు. కొందరైతే ఇతర గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ఉదయాన్నే రోడ్డు పక్కన వాహనాలు నిలిపి, సాయంత్రం వచ్చి తీసుకుపోవడం గమనార్హం.ఖాళీ జాగా కనిపిస్తే చాలు అదే వారికి పార్కింగ్. ఈ దురహంకార పద్ధతిని మార్చేదెవరూ?ఎవరూ రావాలి! అని జనం ప్రశ్నిస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**కమలాపూర్, గూడూరుల్లో**

**ఘనంగా శోభాయాత్రలు**

**కమలాపూర్: ప్రభాత వార్త.**



హనుమాన్ జయంతి పురస్కరించుకుని కమలాపూర్ మండల వ్యాప్తంగా భక్తి శోభ వెల్లివిరిసింది. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, గూడూరు గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్రలు అత్యంత వైభవంగా జరిగాయి. కమలాపూర్ లో భక్తి పారవశ్యం కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి కుటీరం హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కమలాపూర్ గ్రామంలోని పనుగట్ల నుంచి తీగల బావి కుటీరం వరకు కాషాయ వస్త్రాలు ధరించిన దీక్షపరులు "జై శ్రీరామ్" నామస్మరణతో, డీజే సౌండ్స్ మోతల మధ్య భజనలు, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా కదిలారు. భక్తుల నినాదాలు, బాణసంచా వెలుగులతో కమలాపూర్ వీధులు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, బండి కళాందర్ తదితరులు పాల్గొని హనుమాన్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

**గూడూరులో అంగరంగ వైభవం**

అదే ఉత్సాహం గూడూరు గ్రామంలోనూ కనిపించింది. గూడూరులో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధి గుండా శోభాయాత్ర కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి, మంగళ హారతులతో శ్రీ అభయాంజనేయ స్వామిని ఘనంగా స్వాగతించారు. "జై హనుమాన్" నినాదాలతో గ్రామం మారుమోగింది. భక్తుల భక్తి ప్రపత్తుల మధ్య శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రెండు గ్రామాల్లోనూ భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం విశేషం. హనుమాన్ ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.